

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## 400 రోజులు, 4000 కిలోమీటర్లు

# యువగళం జనప్రభంజనం





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వాహనంపై, టీడీపీ కార్యకర్తలపై వైసీపీ రౌడీలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై ప్రతిరోజూ దాడులు సమాధానం కాలేవు. వైసీపీ దాడుల వెనుక వారి ఓటమి భయం, ఫ్రస్టేషన్ కనిపిస్తుంది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ధర్మవరంలో దుమ్మురేపిన యువగళం పాదయాత్ర



జనసంద్రంగా మారిన వీధులు,
వేలసంఖ్యలో రోడ్లపైకి మహిళలు
అడుగడుగునా నీరాజనాలు,
పూలవర్షంతో అపూర్వ స్వాగతం
బాణాసంచా మోతలు, డప్పుశబ్దాలతో
దద్దరిల్లిన ధర్మవరం
ధర్మవరంలో రాత్రి పొద్దుపోయేవరకు
జనం ఎదురుచూపులు
పాదయాత్ర పొడవునా వినతుల వెల్లువ..
నేనున్నానని భరోసా



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం ధర్మవరం నియోజకవర్గంలో దుమ్మురేపింది. రాప్తాడు నియోజకవర్గం పైదిండి నుంచి ప్రారంభమైన 57వరోజు పాదయాత్ర... మధ్యాహ్నం ధర్మవరం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ధర్మవరం ఇన్ చార్జి పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో పెద్దఎత్తున పార్టీనాయకులు, అభిమానులు, ప్రజలు యువనేతకు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. యాత్ర ధర్మవరంలోకి చేరుకోగానే... పట్టణమంతా జనసంద్రంగా మారింది. యువకులు కేరింతలు కొడుతూ పెద్దఎత్తున బాణాసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు నీరాజనాలు పట్టారు. యువనేత రాకకోసం ధర్మవరం రోడ్లవెంట జనం రాత్రి పొద్దుపోయిన తర్వాత కూడా ఎదురుచూశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరంలో జనం స్వచ్ఛందంగా తరలిరావడంతో పార్టీశ్రేణులు ఆనందంతో పొంగిపోయాయి. తనని చూడటానికి రోడ్ల పైకి వచ్చిన ప్రజల్ని ఓపిగ్గా కలుస్తూ వారితో ఫోటోలు దిగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రావడం లేదని యువకులు ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు వాపోయారు. వైసిపి పాలనలో మైనార్టీలకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని మైనారిటీలు చెప్పారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాలు బాధితులేనని, జగన్ ఒక

# ముందస్తు ఎన్నికలు జరిగితే జగన్ ఇంటికే

- చంద్రబాబు నాయుడు వెల్లడి



- రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్
- వైసీపీ నుంచి రావాలనుకునేవారిని హెూల్డ్‌లో పెట్టాం
- 10 లక్షల కోట్ల అప్పులు ఎటుపోయాయి?
- జగన్ పేదలమనిషి అంటే నమ్మాలా?
- ప్రతి ఇంటికి ఒక విజన్ రూపొందిస్తాం
- మీడియా చిట్ చాట్‌లో చంద్రబాబు

ముందస్తు ఎన్నికలు జరిగితే జగన్ ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మేము ఎన్నికలకు సిద్ధంగా లేము అనేది జగన్ పగటి కల. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్నికలకు మేం సిద్ధంగా ఉన్నాం" అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసిపికి షాక్ ట్రీట్మెంట్. వచ్చే ఎన్నికలు వైసీపీకి పర్మినెంట్ ట్రీట్మెంట్. ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో, అసహనంతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫలితాలు ఇంకా గట్టిగా ఉంటాయి అని పేర్కొన్నారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. జగన్ ను 175 ఓడించడం మా లక్ష్యం. రాజకీయాలకే అర్హత లేని వ్యక్తి జగన్. బుద్ధి ఉన్నవాడు అయితే 175 లో పోటీ చేస్తావా, లేదా అని అడుగుతారా?175 లో పోటీ చేస్తారా అనేది ఒక బుద్ధి లేని ప్రశ్న అని చంద్రబాబు ధ్వజమెత్తారు. వైసిపి నుంచి చాలా మంది టీడీపీలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో చాలా మందిని హెూల్డ్ లో పెట్టామని చంద్రబాబు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం గెలిస్తే ఎమ్మెల్యేలు

కన్నాను కలిసిన మాజీమంత్రులు 10

ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. వర్ల రామయ్య V




# అరాచకం .. దాడులు .. దౌర్జన్యాలు

వైసీపీలో పెరుగుతున్న అసహనం

- తెనాలి, పుట్టపర్తి, అమరావతి లలో ఉద్రిక్తత
- ఆర్యవైశ్య నాయకుడు డూండీ రాకేష్ అరెస్ట్
- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వాహనం ధ్వంసం, అరెస్ట్
- బిజెపి నాయకుడు సత్యకుమార్ వాహనంపై దాడి

అధికార పార్టీలో అసహనం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఓటమి భయం వైసీపీ నాయకులను వెన్నాడుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో అధికారాన్ని



అడ్డుపెట్టుకుని రౌడీ మూకలతో అరాచకం

# కేతిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణ జరిపిస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణ జరిపిస్తాం. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం సమీపంలోని ఎర్రగుట్టను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆక్రమించి విలాసవంతమైన ఫామ్ హౌస్ నిర్మించుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూకబ్జాలపై ప్రత్యేక బృందంతో విచారణ చేయిస్తామని శనివారం మీడియాకి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గుట్టపై విలాసవంతమైన భవనంతో పాటు అందులో రేసింగ్ ట్రాక్, గుర్రపు స్వారీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. ధర్మవరం రెవెన్యూ పరిధిలోని 902 నుంచి 909 సర్వే నంబర్లలో ఎర్రగుట్ట పైన ఉన్న 15 ఎకరాలను దొంగ పత్రాలు సృష్టించి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కాజేశారని ఆయన ఆరోపించారు. ఎర్రగుట్టపై భూములను కొట్టేయడానికి అక్రమంగా లింకు డాక్యుమెంట్లు సృష్టించినట్లు తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఓ ఫైనాన్స్ కంపెనీ నుంచి సదరు సర్వేనెంబర్ పై రుణాలు తీసుకున్నట్లు డాక్యుమెంట్లు తయారుచేశారని.. రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో వాటిని వేలంలో తమ కుటుంబ సభ్యులు కొన్నట్లు రికార్డులు తయారుచేసి భూములను కొట్టేశారు. ఎర్రగుట్టపై మరో 5 ఎకరాలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబంలోని మహిళ పేరుతో ఆన్లైన్లో నమోదు చేశారని, ఇవి పిత్రార్జితంగా ఆమెకు సంక్రమించినట్లు రికార్డుల్లో చూపారన్నారు. అయితే సదరు కుటుంబ సభ్యురాలిది కర్నూలు జిల్లా గాక ఇక్కడికి ఇచ్చి వివాహం చేశారు. కర్నూలు జిల్లాకు చెందిన మహిళ తండ్రికి ఇక్కడ గుట్టపై భూమి ఎలా సంక్రమించిందని అధికారుల్ని ప్రశ్నించారు. ఎర్రగుట్టపై ఉన్న సర్వే నంబర్లకు సంబంధించి రికార్డులు సమర్పించాలని ఆర్.టి.ఐ ద్వారా అడగగా వాటికి సంబంధించిన రికార్డులు లేవంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని చెప్పారు. రికార్డుల్లో లేని భూమి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరుతో ఎలా నమోదు అయిందని ప్రశ్నించారు. అలాగే పోతుల నాగేపల్లి పరిధిలోని 42, 43 సర్వే నెంబర్లలో అసైన్డ్ భూములను రైతులను బెదిరించి లాక్కోవాలని ప్రయత్నించినట్లు ఆరోపించారు. విషయం ఎస్సీ కమిషన్ వరకు వెళ్లడంతో అప్పటి కలెక్టర్ గంధం చంద్రుడు అడ్డుకున్నారని తెలిపారు. అందుకే ఆయనపై కక్ష పెంచుకుని ఇక్కడి నుంచి బదిలీ చేయించినట్లు ఆరోపించారు. తెదేపా అధికారంలోకి రాగానే ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూ అక్రమాలతో పాటు రాష్ట్రంలోని వైకాపా ఎమ్మెల్యేలందరి అవినీతిపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సత్యసాయి మంచినీటి పథకాన్ని దత్తత తీసుకుంటాం

- నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యసాయి మంచినీటి పథకాన్ని దత్తత తీసుకొని మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మావరం నియోజకవర్గం నామాల క్రాస్ వద్ద శనివారం అనంతపురం జిల్లా సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాదిమంది ప్రజల దాహార్తిని తీరుస్తున్న సత్యసాయి మంచినీటి పథకానికి నిర్వహణ నిధులు సమకూర్చలేక పథకాన్ని పాడుబెట్టడం దారుణమని చెప్పారు. కరెంటు బిల్లు, కార్మికుల జీతాలు చెల్లించకపోవటం జగన్మోహనరెడ్డి ప్రభుత్వ దివాలాకోరుతనానికి అద్దం పడుతుందన్నారు.





## చెప్పేవి నీతులు దోచేవి గుట్టలు



గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో నియోజకవర్గంలో తిరుగుతున్న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉద్యోగులకు నిజాయితీగా ఉండాలంటూ నీతులు చెబుతారు. అయితే తాను మాత్రం గుట్టలను దోచేస్తాడు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం సమీపంలోని ఎర్రగుట్టను ఆక్రమించి విలాసవంతమైన ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 902, 909 సర్వే నెంబర్లలోని 20 ఎకరాలను అక్రమించాడు. ఇది మరో రుషికొండ అని, ఎమ్మెల్యే గారి విలాస కార్యక్రమాలకు అడ్డా అని లోకల్ టాక్.



## అభివృద్ధి అంటే రంగులు వేయటం కాదు

- నారా లోకేష్

అభివృద్ధి చేయడం అంటే, ఉన్నవాటికి రంగులు వేయడం కాదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సీఎం జగన్ రెడ్డికి చురకలంటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మవరం 28వవార్డులో టిడ్కో గృహాలను లోకేష్ పరిశీలించారు. తాను ఇటుగా వస్తున్నానని, ఆగమేఘాల మీద టిడ్కో ఇళ్లకి రంగులు వేయిస్తోన్న వైసీపీ సర్కారు నాలుగేళ్లుగా వీటిని పట్టించుకోలేదన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సమస్యలు లోకేష్‌కి వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో ఎంపికచేసిన లబ్ధిదారులందరికీ ఇళ్లు పూర్తిచేసి ఇచ్చే బాధ్యత తీసుకుంటాం అని వెల్లడించారు.ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ఏడాదికి 5లక్షల ఇళ్లు కట్టిస్తామని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లలో కట్టింది నాలుగు ఇళ్లు మాత్రమేనని చెప్పారు. కొత్తగా ఇళ్లు కట్టడం చేతగాని జగన్ మేం కట్టిన ఇళ్లకు మాత్రం సిగ్గులేకుండా రంగులు వేసుకుంటున్నారన్నారు. పేదవాడు కూడా సౌకర్యవంతమైన ఇళ్లలో నివసించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో 5లక్షల టిడ్కో గృహాలను గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కుంటిసాకులతో దాదాపు సగం ఇళ్లను రద్దుచేసిందన్నారు. గత ప్రభుత్వంలోనే దాదాపు 90శాతం పూర్తయిన 2.62లక్షల టిడ్కో ఇళ్లను మిగిలిన 10శాతం పూర్తిచేసి ఇవ్వకుండా గత నాలుగేళ్లుగా పాడుబెడుతోందని విమర్శించారు.

## చట్టసభల్లో రజకులకు ప్రాతినిధ్యం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే రజక సంక్షేమానికి నిధులు కేటాయిస్తాం. చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజకసంఘం, టిడిపి రజక సాధికార సమితి ప్రతినిధులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బిసిల వెన్నువిరుస్తున్నారన్నారు. గత నాలుగేళ్లలో బిసిలకు చెందాల్సిన రూ. 75వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బిసి ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు.

బిసిలపై 26వేలకుపైగా తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తామని వెల్లడించారు. రజకులు వృత్తి పనిచేసు కునేందుకు వాషింగ్ మిషన్లను అందజేసి, 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మీ అందరి సంక్షేమం కోసం కృషిచేసే చంద్రన్నను సిఎం చేసేందుకు మీరంతా సహకారం అందించాలని లోకేష్ వారికి విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# శ్రీ కృష్ణదేవరాయలు జయంతి, వర్ధంతికి అధికారిక హోదా

- నారా లోకేష్ హామీ





టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకృష్ణదేవరాయలు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మవరం నియోజకవర్గ బలిజసామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి విరివిగా సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. తొలిసారి కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి కాపుల సంక్షేమానికి రూ.3,100 కోట్లు ఖర్చుచేసిన ఘనత గత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గతంలో కాపు విద్యార్థులకు విదేశీ విద్య, ఉపాధి రుణాలు అందజేసినట్లు చెప్పారు. బలిజ కాపుల సంక్షేమాన్ని కాంక్షించే చంద్రన్నను సిఎం చేసేందుకు మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.





# చేనేతలకు ముడిసరుకుపై సబ్సిడీ

- నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే చేనేతలకు ముడిసరుకు సబ్సిడీ, సబ్సిడీరుణాలను అందజేసి ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు చంద్రన్న బీమాతో తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మావరం నియోజకవర్గం ఇందిరమ్మ కాలనీలో చేనేత కార్మికులను లోకేష్ కలుసుకొని వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. వారి సమస్యలపై లోకేష్ స్పందిస్తూ టిడిపి హయాంలో చేనేత కార్మికులకు రూ.110 కోట్ల మేర రుణమాఫీ చేశామని చెప్పారు. చేనేత కార్మికులకు ముడిసరుకు పై సబ్సిడీ, రుణాలు అందజేసి అండగా నిలిచామన్నారు. ఆదరణ పథకంలో చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీపై పనిముట్లు అందచేసినట్లు వివరించారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికులకు పరిహారం ఇవ్వకపోగా, కనీసం వారి కుటుంబాలను పరామర్శించేందుకు సైతం సిఎం కు మనసు రావటం లేదని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్ అసమర్థత చేనేత కార్మికులకు శాపంగా మారిందని ధ్వజమెత్తారు.

# స్వర్ణకార కార్మికులకు చంద్రన్న బీమా

- నారా లోకేష్ హామీ





టిడిపి అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్మికులను చంద్రన్న బీమా పరిధిలోకి తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మావరం లో స్వర్ణకార సంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. స్వర్ణకార సంఘం ప్రతినిధుల తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ పేద స్వర్ణకార కార్మికులకు పక్కాగృహాలు నిర్మిస్తామన్నారు. స్వర్ణకారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు నిర్వహించుకునే వాతావరణం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు మాదిరిగానే స్వర్ణకారులను కూడా ప్రభుత్వం లంచాలకోసం వేధిస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వర్ణకారులకు వేధింపులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.



# మైనారిటీ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ముస్లిం మైనారిటీలకు గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. దుల్హన్ పథకాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా అమలుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు.

యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ధర్మవరం నియోజకవర్గంలో ముస్లిం లు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ దేశంలోనే తొలిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసింది ఎన్టీఆర్ అని చెప్పారు. మైనారిటీల స్వావలంబనకు ఇస్లామిక్ బ్యాంక్ ను ఏర్పాటుచేసి ఆర్థికంగా చేయూతనిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తాంమని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10మంది మైనారిటీలు హత్యకు గురికాగా, 40మందిపై దాడులు జరిగాయన్నారు.

మైనారిటీలకు చెందాల్సిన రూ.5వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా గత నాలుగేళ్లుగా ముస్లిం మైనారిటీలపై వేధింపులు, దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# అరాచకం .. దాడులు .. దౌర్జన్యాలు

(మొదటిపేజి తరువాయి)

సృష్టించేందుకు ప్రయత్నాలు జరుపుతోంది. అయితే వాటిని టిడిపి శ్రేణులు సమర్థంగా తిప్పి కొడుతుండటంతో పలుచోట్ల ఘర్షణ వాతావరణం ఏర్పడి ఉద్రిక్తతలకు దారితీస్తోంది. రాజధాని అమరావతి, పుట్టపర్తి, తెనాలి లలో జరిగిన సంఘటనలే అందుకు నిదర్శనం. తెనాలి లో కౌన్సిల్ సమావేశ మందిరంలోనే ఏకంగా ఒక కౌన్సిలర్‌ను చితకబాదిన సంఘటన సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. ఆ వీడియోలో కొంతమంది కౌన్సిలర్ లు వీధి రౌడీల తరహాలో దాడికి పాల్పడటం సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకునేలా చేసింది. ఆ సంఘటనను నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘాలు శనివారం తెనాలి బంద్ కు పిలుపు నిచ్చాయి. ఆ బంద్ కు టిడిపి మద్దతు ప్రకటించింది. బంద్ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా శాంతియుత నిరసన చేపట్టారు. అయితే కొంతమంది అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకొని నిరసన అడ్డుకోవడంతో మరోమారు ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు రంగప్రవేశం చేసి టిడిపికి చెందిన నాయకులను అరెస్ట్ చేసి బలవంతంగా కొల్లిపర పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసు వాహనం నుంచి టిడిపి వాణిజ్య విభాగం నాయకుడు డూండీ రాకేష్ క్రింద పడిపోయారు. దీంతో నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆర్యవైశ్య సామాజిక వర్గంలో విభేధాలు సృష్టించే విధంగా అధికార పార్టీకి చెందిన కొందరు వ్యవహరించటం తో పరిస్థితి అదుపుతప్పే ప్రమాదం ఏర్పడింది. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆర్యవైశ్య సామాజికవర్గ ప్రతినిధులకు మద్దతుగా నిలిచి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పుట్టపర్తి లోనూ అధికార పార్టీ దౌర్జన్యం పరాకాష్టకు చేరింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనంతరం అక్కడి ఎమ్మెల్యే అవినీతి పై పెద్ద ఎత్తున ప్రజల్లో చర్చ చోటుచేసుకున్నది. ఈ నేపథ్యంలోనే మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి పై దాడి జరిగింది. ఆయన వాహనాన్ని రౌడీ మూకలు ధ్వంసం చేశాయి. అయినప్పటికీ పోలీసులు పల్లె రఘునాథరెడ్డినిఅరెస్ట్ చేసి బలవంతంగా తరలించే ప్రయత్నంలో ఆయన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ సంఘటనతో ప్రశాంత తకు ఆలవాలమైన పుట్టపర్తిలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అదే విధంగా రాజధాని అమరావతి పరిరక్షణ కోసం మహిళలు, రైతులు జరుపుతున్న ఆందోళన 1200 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ మినహా మిగిలిన పార్టీల నాయకులు అమరావతి రైతులవద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై అధికార పార్టీ అండదండలతో మూడు రాజధానులు మద్దతుగా నిర్వహిస్తున్న శిబిరం వద్ద కొంతమంది దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో బిజేపి నాయకుని వాహనం పూర్తిగా ధ్వంసం అయింది. ఆ వాహనం లో వున్న పార్టీ కార్యకర్తకు గాయాలయ్యా యి. ఈ సంఘటనను టిడిపి అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా వివిధ ప్రాంతాలలో అధికార పార్టీ చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు ఆ పార్టీ నాయకులలో నెలకొన్న అసహనాన్ని, అభద్రతా భావాన్ని సూచిస్తున్నాయి.

# ధర్మవరంలో దుమ్మురేపిన యువగళం పాదయాత్ర



(మొదటిపేజి తరువాయి)

కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఎవరూ ఆనందంగా ఉండకూడదు అనేది ఆయన కాన్సెప్ట్.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తాం. పన్నుల భారాన్ని తగ్గిస్తాం. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. ధర్మవరం శివార్లలో జగన్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా పాడుబెట్టిన టిడ్కో గృహాలను పరిశీలించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. నామాల క్రాస్ వద్ద సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో రెండేళ్లుగా జీతాలు లేవని ఆవేదన చెందారు. యువనేత లోకేష్ స్పందిస్తూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సత్యసాయి మంచినీటి పథకాన్ని దత్తత తీసుకుని మరింత విస్తరిస్తానని, కార్మికుల సేవలు వినియోగిచుకుంటామని చెప్పి ముందుకు సాగారు. ధర్మవరంలో నిర్వహించిన యువనేత పాదయాత్రలో వివిధ వర్గాలనుంచి వినతులు వెల్లువెత్తాయి. చేనేత కార్మికులు, బలిజలు, రజకులు, ముస్లింలు, స్వర్ణకారులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. చంద్రన్న నేతృత్వంలో రాబోయే టిడిపి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందని చెబుతూ ముందుకు సాగారు.

# ముందస్తు ఎన్నికలు జరిగితే జగన్ ఇంటికే

(మొదటిపేజి తరువాయి)

అమ్ముడు పోయారు అంటారా? మీ దగ్గర ఉన్న వాళ్లు ఎవరు? అని ప్రశ్నించారు. మాకు 23 ఎమ్మెల్యేలు గెలిచిన చోట...ఇంగిత జానం ఉంటే జగన్ పోటీ నే పెట్టకూడదు. సరిపోను సంఖ్యా బలం లేకపోయినా జగన్ 7 గురిని పోటీలో పెట్టాడు. బుద్ధి ఉంటే తన పార్టీలో చేర్చుకున్న ఆ నలుగురిని పార్టీ నుంచి జగన్ బయటకు పంపాలన్నారు. కాస్తో కూస్తో ఇంగిత జ్ఞానం ఉన్న వాళ్లు వైసిపిలో ఉండకూడదు. గౌరవం లేని వైసీపీలో ఎవరూ ఉండకూడదు. పబ్లిక్ లైఫ్‌కి జగన్‌కు అర్హత లేదని పేర్కొన్నారు. ఎవరైనా పార్టీ మారితే రాజీనామా చేసి మా పార్టీలోకి రావాలి అని జగన్ నాడు సభలో అన్నాడా లేదా? మా పార్టీ నుంచి 4 గురిని తీసుకున్నారు. మరి దానిపై జగన్ ఏం సమాధానం చెపుతాడు? అంటే నాకు రావాల్సిన సీటును నేను వదిలేయాలా? నేను నిలబెట్టిన వారు గెలిస్తే,మ్యానేజ్ చేసినట్లా? అని ప్రశ్నించారు. చట్టాన్ని, ధర్మాన్ని బతికించాలి అనుకుంటున్నా, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టా అని చెప్పారు.

జగన్ ఇప్పటి వరకు పబ్లిక్ ను ఫూల్స్ చేస్తూ వచ్చాడు. ఫైనల్ గా జగన్ ను ప్రజలు పెద్ద ఫూల్ ను చేస్తారు. తన చర్యల వల్ల జగన్ ఫూల్ అవ్వడం ఖాయం. జరిగేది ఇదే అని వెల్లడించారు. నేడు అప్పులతో రాష్ట్రం ఎటుపోతుందో అర్థం కావడం లేదు. నేడు రాష్ట్ర అప్పు రూ. 10.31 లక్షల కోట్లకు చేరింది. సిఎం జగన్ ఒకవైపు పన్నులు వేస్తున్నాడు. మరోవైపు లక్షల కోట్ల అప్పులు చేస్తున్నాడు? ఆ డబ్బు అంతా ఎక్కడికి పోతుంది? ఈ ఒక్క ఏడాదిలోనే జగన్ రూ.96 వేల కోట్ల అప్పు చేశాడు. ఇలా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఇది మరింత ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. రాష్ట్రం పూర్తిగా దివాళా తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.లక్షల కోట్ల అప్పులు చేసినా పోలవరం పూర్తి చేయలేదు. అమరావతి నాశనం చేశాడు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రోడ్లు వేయలేదు. రైతులకు సబ్సిడీలు లేవు. జీతాలు ఇవ్వలేకపోతున్నాడు. మరి ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో నిధుల దుర్వినియోగం స్పష్టంగా కనిపిస్తుంది. ఇవన్నీ చూసిన తరువాత రాష్ట్రం ఏమవుతుంది అనే ఆవేదన, బాధ కలుగుతుందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయడానికే జగన్ రెడ్డిపుట్టాడా అని అందుకే నేను అన్నాను. విభజన తరువాత మనకు హైదరాబాద్ లేదు కాబట్టి, మన భవిష్యత్ ఏంటి అని ప్రజలు నాడు భయపడ్డారు. అందుకే అమరావతికి రూపకల్పన చేశాను అని చెప్పారు. నేడుతెలంగాణ పర్ క్యాపిటా ఇన్ కం రూ. 3.08 లక్షలకు చేరింది. అంటే దేశంలోనే ప్రథమంగా నిలిచింది అని చెప్పారు. అందుకే నా తరువాత అక్కడ వచ్చిన ముఖ్యమంత్రులను నేను అభినంధించాను. నాడు చేసిన సంస్కరణలు, నిర్ణయాల కారణంగా మంచి ఫలితాలువచ్చాయి. తరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని కొనసాగించాయి అని తెలిపారు. ఇప్పుడు ఆ ఫలాలను తెలంగాణ అనుభవిస్తుంది. కానీ ఇప్పుడు ఎపిలో పర్ క్యాపిటా ఇన్ కం రూ. 2.19 లక్షలు. అంటే తెలంగాణకు . ఎపికి ఎంత తేడా ఉందో చూడండి. ఒక మనిషి విధ్వంసం వల్లనే ఎపిలో ఈ పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ డిస్టర్బ్ చేయలేదు. అందుకే మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. తెలంగాణలో ఇప్పుడు భూముల విలువ కూడా పెరిగింది. తెలంగాణ లో ఉండే మారుమూల ప్రాంతాల్లో కూడా భూముల ధరలు లక్షలు, కోట్లు అయ్యాయి. కానీ ఎపిలో నేడు ఇప్పుడు భూములు కొనే వారు లేరు. పోలవరం పూర్తి అయ్యి ఉంటే అద్భుత ఫలితాలు దక్కేవి అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

కియా పరిశ్రమపై నాడు జగన్ ఏమని ప్రచారం చేశాడు? ఏమి వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు ఆ కియా వల్ల ఆ ఏరియా రూపురేకలు మారిపోయాయి. 25 వేల మంది ప్రత్యక్షం గా లబ్ధి పొందారు. ఆ ప్రాంతం లో భూముల విలువ పెరిగింది అని వివరించారు. దేశంలో నెంబర్ 1 దోపిడీ దారుడు జగన్ కాక ఇంకెవరు?

దేశంలో అందరి సిఎంల సంపద కంటే జగన్ సంపదే ఎక్కువ ప్రజలను లూటీ చేసి నేను పేదల మనిషిని అంటే జగన్ ను ప్రజలు నమ్ముతారా? ఇసుకలో వందల కోట్లు అక్రమాలు చేస్తూ నేను పేదల మనిషిని అంటే ఎలా?

జగన్ డబ్బు అంతా ఎక్కడికి తరలిస్తున్నాడు. నేలమాలిగల్లో పెట్టాడా అని పిస్తుంది.

జగన్ అవినీతి చేసి అందరిపై బురద జల్లాలని ప్రయత్నం చేస్తున్నాడు అని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో రాష్ట్ర సంపద నాశనం అయ్యింది. దోపిడీకి గురయ్యింది. ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. ప్రతి ఇంటికి ఒక విజన్ రూపొందిస్తాం. పేదల జీవితాలను సమూలంగా మార్చుతాం. దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

**అంబానీ సోదరుల కథ .. రెండు రాష్ట్రాల వ్యథ**

ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ ల ప్రయాణాన్ని మన రెండు రాష్ట్రాలు అన్వయించుకోవాలి. రిలయన్స్ అన్నదమ్ముల్లో ఏం జరిగిందో. తెలుగు రాష్ట్రాల్లో జగన్ వల్ల అదే జరిగింది. తెలంగాణకు హైదరాబాద్ ఉంటే ఎపికి సముద్ర తీరం ఉంది. ఎపిలో మంచి భూములు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే 2029 నాటికి దేశంలో టాప్ స్టేట్స్ గా ఈ రెండు రాష్ట్రాలు ఉండేవి.

జగన్ కారణంగా ఎపి మునిగిపోయింది. అభివృద్ధి కొనసాగడం వలన అటు తెలంగాణ మాత్రం సక్సెస్ అయ్యింది. అని చంద్రబాబు వివరించారు. ఒక మనిషి విధ్వంస ఎంత వేగంగా చేయగలడో జగన్ చూపించాడని విమర్శించారు.జగన్ ప్రజల బిడ్డ కాదు. పేదల బిడ్డ కాదు..రాష్ట్రాన్ని నాశనం చేసిన బిడ్డ.

నెలకు ఒక్క ఇసుకలో 250 కోట్లు దోచేసిన జగన్ మీ బిడ్డ అంటే నమ్మాలా?

గన్ కల్చర్, గొడ్డలి కల్చర్, గంజాయి కల్చర్ తెచ్చిన వాడిని నమ్మాలా? అని ప్రశ్నించారు.

**ఉండవల్లి శ్రీదేవికి అండగా ఉంటాం**

అధికార పార్టీ దౌర్జన్యాలకు గురవుతున్న ఎమ్మెల్యే శ్రీదేవికి అండగా ఉంటాం. నాడు ఎంపీ రఘు రామ రాజుకు అండగా నిలిచాము అని చంద్రబాబు వెల్లడించారు. బిజెపి నేతలపై దాడి ఉన్మాద చర్య, ప్రశ్నించే వారిపై ఉన్మాదంతో వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. వివేకా హత్య కేసులో తులసమ్మ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ పై వాయిదా వాయిదాకు లాయర్లను ఎలా మార్చుతున్నారు? తులసమ్మకు అంత స్థాయి ఉందా?సుప్రీం కోర్టులో లాయర్లను ఎవరు పెడుతున్నారు? డబ్బులుఎవరు ఇస్తున్నారు అని చంద్రబాబు ప్రశ్నించారు.

# వైసిపి విడుదల చేసిన కరపత్రం అంతా బోగస్సే: బోండా ఉమ

జగన్మోహన్ రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ 5కోట్లమంది ప్రజల్ని నాలుగేళ్లనుంచి ఫూల్స్ నిచేస్తూనే ఉన్నాడని, తాను ప్రజలకుఏంచేసింది, ఇకముందు ఏంచేయబోతోంది వివరిస్తూ, ఆయన ప్రభుత్వం విడుదలచేసిన కరపత్రమే అందుకు నిదర్శన మని, ఈ వాస్తవాలను ప్రపంచ ఫూల్ దినోత్సవం సందర్భంగా నేడు ప్రజల ముందు ఉంచుతున్నామని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వం రావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వముద్రతో విడుదలచేసిన కరపత్రంలోని ప్రతి అక్షరం బోగ సే. రాష్ట్రాన్ని పాలిస్తున్ జగన్ ఫేక్.. అతనిపాలన ఫేక్.. అతనిమాటలు, చేతలు మొత్తం ఫేక్. జగన్ నాలుగేళ్ల పాలనే అందుకు నిదర్శనం. నవరత్నాలపేరుతో 5కోట్లమందిని జగన్ దోచుకుంటూ, నల్లడబ్బుని తన నేలమాళిగల్లో దాచుకుంటున్నాడు. ప్రతిబహిరంగసభలో 98శాతం హామీలు అమలుచేసినట్టు జగన్ చెప్పుకుంటున్నాడు. అతనిమంత్రులుకూడా అ దే చెబుతున్నారు. ఎక్కడ అమలుచేశారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. జగన్ ఇచ్చిన హా మీల్లో ప్రధానమైనది 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలభర్తీ, మెగాడీఎస్సీ అమలు, ఏటా జాబ్ క్యాలెండర్ ... వీటిలో నాలుగేళ్లలో జగన్ దేన్ని అమలుచేశాడు? గ్రామవాలంటీర్, వార్డ్ వాలంటీర్లను ని యమించడమేనా జగన్ అమలుచేసింది? అప్పుడు మద్యపాననిషేధం అన్నాడు.. ఇప్పుడు మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నా డు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఊరూవాడా తిరిగి మరీ కాపురాల్లో చిచ్చుపెడుతున్న మద్యాన్నిదశలవారీగా నిషేధిస్తానన్నాడు. ఎక్కడ మద్యాన్ని నిషేధించాడో చెప్పాలి. జగన్ నాలుగేళ్లలో మద్యాన్ని నిషేధించకపోగా, నేరుగా డోర్ డెలివరీచేస్తోంది. మద్యం అమ్మకాలపై జగన్ ఖజానాకు విపరీతంగా ఆదాయంవస్తోంది. జే-బ్రాండ్ పేరుతో నానాఛండాలమైన మం దు అంతా ఏపీలోనే అమ్ముతున్నారని పొరుగురాష్ట్రాల్లో చెప్పుకుంటున్నారు. జే-బ్రాండ్ మద్యం తాగి, జనమంతా పిచ్చిక్కి రోడ్లపై తిరుగుతున్నారనేది పచ్చినిజం. కల్తీమద్యం తాగి చనిపోయినవారి లెక్కకు అంతేలేదు.

అప్పుడు ప్రతిరైతుకి రూ.12,500లురైతుభరోసా సాయం అన్నాడు.. ఇప్పుడు కేవలం రూ.7,500లతో సరిపెట్టి, రైతులనోట్లో మట్టికొట్టాడు.

అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం ఇచ్చేసొమ్ముతో సంబంధంలేకుండా ప్రతిరైతుకి రైతుభరోసాకింద ఏటా రూ..12,500లు ఇస్తానని జగన్ హామీ ఇచ్చాడు. కానీ ఇస్తున్నది కేవలం రూ.7,500లు మాత్రమే. కేంద్రమిచ్చే సొమ్ముతో కలిపి, అంతా తానే ఇస్తున్నట్టు పత్రి కలు, టీ.వీల్లో ప్రచారంచేసుకుంటున్నాడు. అప్పుడు 45ఏళ్లు నిండిన ప్రతిమహిళకు పింఛన్ అన్నాడు...ఇప్పుడు 15లక్షల పింఛన్లకు కోతపెట్టాడు. 45 ఏళ్లునిండిన మహిళందరికీ రూ.3వేల పింఛన్ ఇస్తానన్నాడు. దాన్ని అమలుచేయకపో గా, గతప్రభుత్వం అర్హులైన వారికి ఇచ్చిన సామాజిక పింఛన్లకు కోతపెట్టాడు. అర్థంపర్థం లేని కారణాలు చెబుతూ, ఈ నాలుగేళ్లలో 15లక్షలకుపైగా పింఛన్లు రద్దుచేశాడు. 45ఏళ్లు పైబడిన ప్రతిమహిళకు రూ.3వేలు అన్న హామీని తుంగలో తొక్కాడు.

పైసా విద్యుత్ ఛార్జీ పెంచనన్నాడు.. 4ఏళ్లల్లో రూ.57వేలకోట్ల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపాడు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పైసాపెంచనని ప్రజల్ని నమ్మించాడు. ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ ఇప్పటివరకు 8సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీలభారం మోపాడు. రూ.57 వేలకోట్ల భారంమోపి, ప్రజల్ని కోలుకోనీయకుండా దెబ్బతీశాడు. మరలా ఈ నెలనుంచి ట్రూ అప్ ఛార్జీల పేరుతో యూనిట్ కి 40పైసలచొప్పున ప్రతినెలా విద్యుత్ వినియోగదారులపై అదనపుభారం పడనుంది. 25మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలువంచి ప్రత్యేకహెూదా తెస్తానన్నవాడు..31 మందిని ఉం చుకొని కేసులభయంతో మోదీకి వంగివంగి దండాలుపెడుతున్నాడు. ఎన్నికలకుముందు, 25మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలువంచుతా... మోదీని



నిలదీస్తా... రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తాను అన్నాడు. ఇప్పుడు తనచేతిలో 31మంది ఎంపీ లున్నా, కేంద్రానికి సాగిలబడ్డాడు. మోదీకి వంగివంగి దండాల ుపెడుతున్నాడు. వైసీపీ 31 మంది ఎంపీలు పైరవీలు చేస్తుంటే, జగన్ మాత్రం ఢిల్లీకి తాడేపల్లికి తిరుగుతూ, రాష్ట్రానికి రా వాల్సిన వాటిని కూడా అడగలేని దుస్థితిలో ఉన్నారు. విభజనచట్టంలోని ఒక్క హామీని కూ డా జగన్ ఈ నాలుగేళ్లలో సాధించలేకపోయాడు. చివరకు పోలవరాన్ని 41.15మీటర్లకు కుదించేందుకు సిద్ధమై, రాష్ట్రరైతాంగంనోట్లో మట్టికొట్టాడు.

అమరావతి ఎక్కడికీ పోదన్నవాడు.. రాష్ట్రానికి రాజధానిలేకుండా చేశాడు. భూములిచ్చిన రైతుల్ని వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. అమరావతే రాజధాని.. అదిఎక్కడికీపోదు...నేనుకూడా అమరావతి లోనే ఇల్లుకట్టుకుంటాను అనిచెప్పి, భూములిచ్చిన రైతుల్ని, రాష్ట్రప్రజల్ని వంచించిన జగన్, 4ఏళ్లలో రాజధానిని సర్వనాశనంచేసి, మూడురాజధానులంటూ రాష్ట్రాన్ని సర్వనాశనంచేశాడు. ఆఖరికి భూములిచ్చిన రైతులకు కౌలుకూడా ఇవ్వకుండా వేధిస్తున్నాడు. 1200 రోజులుగా రైతులు రోడ్లపై కూర్చొని ధర్నాల ుచేస్తున్నా..ఏనాడూ ఈ ముఖ్యమంత్రి కనీసం వారి ముఖం కూడా చూసింది లేదు. సీ.పీ.ఎస్ రద్దుచేస్తాను అన్నవాడు.. ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ఉక్కుపాదం మోపి, జీతాలే సక్రమంగాఇవ్వకుండా వేధిస్తున్నాడు. ఉద్యోగులకు సీ.పీ.ఎస్ రద్దుచేస్తానని చెప్పి మోసగిం చాడు. అధికారంలోకి వచ్చాక సీ.పీ.ఎ స్ రద్దుచేయమని అడిగారన్న అక్కసుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ఉక్కుపాదం మోపా డు. సీ.పీ.ఎస్ రద్దుచేయడం చాలాకష్టమైనపని.. దానిగురించి తెలియక జగన్ హామీ ఇచ్చా డని సజ్జలతో సన్నాయినొక్కులు నొక్కించాడు. ఉద్యోగుల్ని వంచించి, వారికి సకాలంలో జీ తాలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నాడు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానన్న హామీని కూడా విస్మరించి, చివరకు తనను ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో, ఉన్నఉద్యోగాలు పీకేస్తానంటూ వారినే బెదిరిస్తున్నాడు. 5కోట్లమందిని ఫూల్స్ చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోయాడు. 5 ఏళ్లల్లో 25లక్షల ఇళ్లుకట్టిస్తాను అన్నవాడు.. 4ఏళ్లలో 5ఇళ్లుకట్టించి పేదల్నిరోడ్లపాలుచేశాడు. 5ఏళ్లల్లో 25లక్షలఇళ్లు కట్టిస్తాను అని చెప్పాడు. తీరా 4ఏళ్లలో 5ఇళ్లు కట్టించి అభాసుపాలు అయ్యాడు. కేంద్రమే జగన్ ప్రభుత్వం 4ఏళ్లలో కేవలం 5 ఇళ్లుమాత్రమేకట్టిందని చెప్పింది. ఇ ళ్ల నిర్మాణం పేరుతో ఇప్పటికీ పేదల్ని వంచిస్తున్నాడు. చంద్రబాబు కట్టించిన ఇళ్లుపేదలకు ఇవ్వకుండా, తాను ఇళ్లనిర్మాణం చేపట్టకుండా పేద, బడుగుబలహీనవర్గాల్ని నట్టేట ముం చాడు.

బాబాయ్ ని గొడ్డలితో వేసేసి, గుండెపోటుగా చిత్రీకరించి జగన్ అధికారంలోకివచ్చాడు. ఆ కేసు ఎక్కడ తనమెడకు చుట్టుకుంటుందోఅన్న భయంతో అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా పోలోమంటూ ఢిల్లీకి పరిగెత్తుతున్నాడు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాడు. 2022-23 ఆర్థికసంవత్సరంలో రూ.97వేలకోట్లఅప్పుతో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలి పాడు. రాష్ట్రాన్ని అప్పులఊబిలోకి దింపినఘనచరిత్రుడిగా జగన్ ను నిజంగా సన్మానించా ల్సిందే. బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని రూ.75వేలకు పెంచుతానని, బీసీలకు పదవులు, నిధులు రెండూ లేకుండాచేశాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల సబ్ ప్లాన్ ను రూ.75వేలకోట్లకు పెంచుతానని చెప్పిన జగన్, ఆఖరికి బీసీ కార్పొరేషన్ కు తాళాలేశాడు. చంద్రబాబు హయాంలో బీసీలకు ఆదరణ కింద పనిముట్లు, కార్లు, వాషింగ్ మెషీన్లు, హెయిర్ సెలూన్ కుర్చీలవంటి వాటిని అందించా రు. జగన్ వచ్చాక ఆదరణ కింద ఒక్కచేతివృత్తిదారుడికి చిన్న దువ్వెనకూడా ఇచ్చిందిలే దు. బీసీ కార్పొరేషన్లన్నింటినీ మూసేసి, వాటిపరిధిలోని సొమ్మునికూడా తన ఖజానాలో వే సుకున్న ఘనుడు జగన్. కొత్త ఇసుకపాలసీ పేరుతో, భవననిర్మాణ కార్మికుల్ని, నిర్మాణ అనుబంధ రంగాలవారిని రోడ్డునపడేశాడు. పనికిరాని బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, బీసీ ల్ని అవమానించాడు. బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లకు కోతపెట్టి, 16,800 రాజకీయపద వుల్ని వారికిదూరంచేశాడు.డ్వాక్రా రుణాలన్నీ రద్దుచేస్తానిచెప్పి, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు కుచ్చుటోపి పెట్టాడు.డ్వాక్రారుణాలన్నీ రద్దుచేస్తానిచెప్పి కోటి20లక్షలమంది డ్వాక్రామహిళలనెత్తిన కుచ్చుటోపీ పెట్టాడు. ఒక్కోసంఘం తీసుకునే రుణపరిమితిని రూ.7లక్షలకు పెంచుతాననిచెప్పి, ఆఖరికి బ్యాంకుల్లో పైసారుణం దొరక్కుండాచేశాడు. డ్వాక్రామహిళలు రుణాలు కట్టుకుంటుంటే, వారి అందించాల్సిన సాయాన్ని సకాలంలో ఇవ్వకుండా అప్పులభారం మరింతపెరిగేలా చేస్తున్నాడు. వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి చేతిలో ఉన్న నీలిమీడియా, సోషల్ మీడియా సాయంతో నీతిమాలిన ప్రచారానికి తెగబడుతూ, ప్రతిపక్షాలపై, ప్రజలపై బురదజల్లుడు కార్యక్రమానికి తెరలేపాడు.ఫేక్ ప్రచారంతో ఫేక్ హామీలతో అధికారం ముగింపుదశలోకూడా జగన్ ప్రజల్ని వంచించడాని కి ప్రయత్నిస్తున్నాడు. వైసీపీ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి నీచుల కే నీచుడు. ఐటీడీపీ ఆఫీస్ లో మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు అంటూ నీతిమాలిన ప్రచారం చేస్తున్నాడు. టీడీపీమహిళానేతలు, కీలకమైన నేతల్ని కూడా వదలకుండా దు ష్ప్రచారంచేస్తున్నారు. ఆఖరికి నాపేరుతో కూడా పొత్తులగురించి ప్రస్తావిస్తూ దుష్ప్రచారానికి తెరలేపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడిపేరుని దుర్వినియోగంచేస్తూ, ఆయన తప్పుడు సంతకంతో వైసీపీపేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారంచేస్తోంది. వైసీపీ పేటీఎం బ్యాచ్ కి ఉచ్చం..నీచం లేదు అనడానికి వారుచేస్తున్న విషప్రచారమే నిదర్శనం. టీడీపీ ఎవరితో ఎ ప్పుడు పొత్తుపెట్టుకుంటే, జగన్ కు అతని సోషల్ మీడియాకు, నీలిమీడియాకు ఏంటి సం బంధం? జగన్ అతని నీలిమీడియా, సోషల్ మీడియా చేసే దుర్మార్గపు ప్రచారం చూస్తుంటే నోటికొచ్చినట్టు తిట్టాలనిపిస్తోంది. కానీసభ్యత అడ్డువచ్చి ఊరకుంటున్నాం.

అధికారంకోసం నీచంగా, హేయంగా దుర్మార్గంగా వైసీపీ సోషల్ మీడియా దుష్ప్రచారం సాగు తోంది. ఈ వ్యవహారాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి నిర్వహిస్తు న్నాడు. ప్రభుత్వముద్రవేసి మరీ వైసీపీ ప్రజలకు పంచిన కరపత్రంలోని హామీలు, వాటి అమ లుపై వైసీపీసోషల్ మీడియాకు సమాధానంచెప్పే ధైర్యముందా అని ప్రశ్నిస్తున్నాం. జగన్, అతని నీలి మీడియా, సోషల్ మీడియా ఎల్లకాలం ఫేక్ ప్రచారంతో ప్రజల్ని మోసగించలేరు. ఏప్రియల్1న జగన్ 5కోట్ల మందిని ఎలా ఫూల్స్ ని చేశాడో, ఇకముందు ఎలా చేయబోతున్నా డో వివరించాము. ప్రజలు ఈ అబద్ధాలకోరు ముఖ్యమంత్రిని, నీతిమాలిన ప్రభుత్వాని నమ్మే స్థితిలో లేరు. అమరావతి నిర్మాణం జగన్ పూర్తిచేసుంటే, హైదరాబాద్ ను మించిన నగరంగా మారేదన్న కేటీఆర్ వ్యాఖ్యలు ముఖ్యమంత్రికి వినప డలేదా? భారతదేశంలోనే అత్యంత అద్భుతంగా డిజైన్ చేయబడిన నగరంగా ఏపీ రాజధాని అమరావతి నిలిచిం దని, దాన్ని జగన్ నిలిపేయకుండా పూర్తిచేసుంటే, హైదరాబాద్ ఎప్పుడో వెనకబ డి పోయేదని స్వయంగా తెలంగాణ మంత్రి కేటీఆరేచెప్పారు. అమరావతిపై టీడీపీ ఎప్పుడూ ఒకేవైఖరికి కట్టుబడి ఉంది. అమరావతిని రాష్ట్రరాజధానిగా ప్రకటించింది తెలుగుదేశమే.. దాన్ని పూర్తిచేసేది కూడా టీడీపీ,చంద్రబాబే. అమరావతి ప్రాంతంలో నిన్న బీజేపీ నేతలపై వైసీపీమూకల దాడి ముమ్మాటికీ ముఖ్యమంత్రికి తెలిసి జరిగిందే. బీజేపీ నేతలు ఈ వ్యవహారంపై ఆలోచించాల్సిన సమయం వచ్చింది. టీడీపీకార్యాలయంపై, టీడీపీనేతల ఇళ్లు, సంస్థలపై దాడులుచేసిన వైసీపీ నేతలు, కిరాయి మూకలు ఇప్పుడు బీజేపీనేతలపైకి దాడులకు పాల్పడుతున్నారు.

# జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నోటిఫికేషన్లు ఏవి జగన్?: అశోక్‌బాబు

రైతులు, నిరుద్యోగులు, యువత ఆత్మహత్యలు రాష్ట్రంలో అధికమయ్యాయయని, మరీ ముఖ్యంగా 2019లో 6,465మంది, 2020లో 7,043మంది, 2021లో 8,067మంది మొత్తం గా 21,575మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా పచ్చి నిజా లు బట్టబయలయ్యాయని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు తెలిపారు. ఎస్.సీ.ఆర్.టీ నివేదిక ప్రకారం 571మంది రాష్ట్రయువత గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు బలైపోయారని చెప్పా రు. నేషనల్ క్రైమ్ రిపోర్ట్ నివేదిక, ఎస్.సీ.ఆర్.టీ నివేదికలోని అంశాలపై ముఖ్యమంత్రి, ఈచేతగాని ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం 5,13,351 ప్రైవేట్ ఉద్యోగాలు ఇచ్చిందని అసెంబ్లీలో చెప్పిన జగన్ ప్రభుత్వం, ఈ 4ఏళ్లలో యువతకు ఎన్నిఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలి. "రాష్ట్రంలో యువత బలవన్మరణాలకు పాల్పడటం పాలకులకే సిగ్గుచేటు. వెనుకబడిన రాష్ట్ర మైన బీహార్ కంటే ఏపీలోనే యువత, నిరుద్యోగులు జీవితాలు అధికంగా బలయ్యాయి. ఉద్యో గాలు దొరక్క, చదువుకి తగిన ఉపాధిదొరక్కే యువత ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన రాష్ట్రాన్ని, మాదకద్రవ్యాల హబ్ గా మార్చిన జగన్ ధనదాహంకూడా యువతని బలితీసుకుంటోంది. 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలు భర్తీచేస్తా నని, ఏటా డీఎస్సీ ప్రకటిస్తానని, జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానన్న జగన్ హామీలన్నీ బుట్టదాఖలుకావడమే ఏపీయువత నిరాశానిస్పృహలు, భవిష్యత్ పై బెంగే ప్రధానకారణమని చెప్పాలి. టీడీపీప్రభుత్వంలో 5,13,351 మందికి ప్రైవేట్ సెక్టార్లో ఉపాధి లభించిందని ఈ ప్రభుత్వమే చెప్పింది. అసెంబ్లీలో దివంగతమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఒ కప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు చెప్పారు. టీడీపీప్రభుత్వం రెండేళ్లు డీఎస్సీలు అమలుచేసింది. అదికాకుండా అన్నిజిల్లాల్లో పరిశ్రమలునెలకొల్పి యువతకు చేతినిండా ఉపాధి కల్పించింది.



టీడీపీప్రభుత్వం యువతకు కల్పించినఉపాధి కళ్లముందు కనిపిస్తోంది. మరి ఈ 4ఏళ్లలో జగన్ రాష్ట్రయువతకు కల్పించిన ఉద్యోగాల మాటేమిటి? 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలు భర్తీ చేస్తాను. ప్రత్యేకహోదా తెస్తాను..పరిశ్రమలతెచ్చి యువత ను ఉద్ధరిస్తాను అన్న జగన్ మాటలు ఏమయ్యాయి? హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్, ఆఖరికి అండర్ వేర్ (జాకీసంస్థ) ను కూడా రాష్ట్రంలో లేకుండా చేసిన ఘనుడు జగన్.

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక యువత పరిస్థితి దారుణంగా తయారైంది. 2.30 లక్ష ల ఉద్యోగాలు భర్తీచేస్తాను.. ప్రత్యేకహోదాతీసుకొచ్చి, పరిశ్రమలు రప్పించి నిరుద్యోగుల జీవితాల్ని ఉద్ధరిస్తానని జగన్ ప్రగల్భాలు పలికాడు. కానీ వాస్తవంలో అమలు వుతున్నది మాత్రం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకురాకపోవడం. జగన్ అత ని ప్రభుత్వం దెబ్బకు భయపడి, రాష్ట్రంలో ఉన్నపరిశ్రమలే మూతపడుతున్నాయి. 15వేల మందికి ఉపాధికల్పించిన అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ రాష్ట్రానికి గుడ్ బైచెప్పి, తెలంగాణకు వెళ్లిపోయింది. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఒప్పందాలువేసుకున్న అనేక జాతీయ, అంతర్జాతీయకంపెనీలు జగన్ రాకతో ఆ ఒప్పందాలనురద్దుచేసుకున్నాయి. ఉన్న అరకొరా పరిశ్రమలు ఏదోఅలాఅలా నెట్టుకొస్తూ, కాలం వెళ్లదీస్తున్నాయితప్ప, ఎక్కడా కొత్తగా ఉద్యోగాలు ఇవ్వడంలేదు. హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ పరిశ్రమలతోపాటు, ఆఖరికి అండర్ వేర్స్ తయారీసంస్థ కూడా రాష్ట్రం విడిచిపోయిందంటూ సోషల్ మీడియాలో జగన్ సర్కార్ పై ఛలోక్తులు వేసుకుంటున్నారు.రాష్ట్రంలో 50వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఖాళీలున్నాయి. డీఎస్సీ ఇప్పుడు ప్రకటించే పరి స్థితిలో ప్రభుత్వంలేదు. జగన్ జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తడంలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసి, ఆసంస్థలోని ఉద్యోగాలను ప్రభుత్వఉద్యోగాల కింద చూపారు. సచివాలయ వ్యవ స్థలోని సిబ్బంది రెగ్యులరైజేషన్ ఇంకాపూర్తికాలేదు. విశాఖలో సమ్మిట్ పేరుతో 13 లక్ష లకోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నట్టు జగన్ అతని మంత్రివర్గం ఊదరగొట్టింది. ఆ లక్షల కోట్లు వచ్చేదిలేదని యువతకు అర్థమైంది. జగన్ గతంలో చెప్పినట్టుగా 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలహామీని ఎప్పుడు నెరవేరుస్తున్నారు అని టీడీపీసభ్యులు మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. దానిపై మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పుడు కేవలం 66వేల ఖాళీలుమాత్ర మేఉన్నాయని చెప్పాడు. మరి జగన్ చెప్పిన 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలహామీ హుళక్కే, జగన్ చేతగానితనం, అవినీతి, ధనదాహం వల్ల మరోపక్క ప్రైవేట్ రంగం పూర్తిగా నాశనమైం ది. ఆరంగంలో ఉపాధిలేక, ఇటుప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వనందునే రాష్ట్రయువత తీవ్రనైరాశ్యంలో కూరుకుపోతోంది. దానిఫలితమే యువతబలవన్మరణాల్లో ఏపీ ముందు ఉం డటం. ఏటా లక్షలమంది యువత పట్టాలుచేతబుచ్చుకొని బయటకు వస్తుంటే, జగన్ వంద ల్లో కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతున్నాడు.టీడీపీప్రభుత్వం యువతకోసం అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు అవినీతి మర కలు అంటించేప్రయత్నంచేసిన జగన్ నిర్వాకం యువత నైపుణ్యాభివృద్ధికి శాపంగా మారింది. టీడీపీప్రభుత్వం యువత ఆశల్ని, ఆశయాల్ని నిజంచేస్తుంది.టీడీపీప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలుచేసి, రాష్ట్రవ్యాప్తంగా 2.94లక్షలమంది కి శిక్షణఇచ్చి, 70వేలవరకు ఉద్యోగాలు కల్పించింది. అలాంటిప్రాజెక్ట్ పై అవినీతి ఆరోపణలు చేసి, జగన్ దాన్ని అటకెక్కించాడు. జగన్ జమానాలో యువతకు తగిన నైపుణ్యాభివృద్ధి శిక్షణే అందడంలేదు. తక్కువ అభివృద్ధిచెందే రాష్ట్రమైన బీహార్ తో పోలిస్తే, ఏపీలోనే యువత మరణాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

# "సింగిల్ సింహాం" జగన్ ను ఓటమి భయం వెంటాడుతోంది !

సింహం సింగిల్ గా వస్తుందని సినిమా డైలాగు చెప్పే జగన్ ఇప్పుడు సింగిల్ గా మిగిలి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. జనం చంద్రబాబు వెంట నిలచి జగన్ అహం అణచడానికి సిద్ధం అవుతున్నారు. మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు టిడిపికి అండగా నిలిచి జగన్ అభ్యర్థులను ఓడించారు. ఈ ఎన్నికలు జగన్ కు తెలుగు దేశం పార్టీకి మధ్య జరిగాయి. అంటే జగన్ ఒక వైపు టిడిపి కార్యకర్తలు మరొక వైపు నిలచి పోరాడారు. సింగిల్ సింహాంపై సమిష్టి బలం గెలిచింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్యేలు టిడిపి అభ్యర్థికి ఓటువేసి జగన్ కు చెంప చెల్లు మనిపించారు. ఇంకా 50 మందికి పైగా ఎమ్మెల్యేలు జగన్ పై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని వార్తలు వస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్ళినప్పుడు ప్రజలు తిరగబడుతున్నారు. ఈ పరిస్థితులను పరిశీలిస్తే వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని జగన్ కు అర్థమయ్యింది. ఈ నేపథ్యంలో ఆఖరి ప్రయత్నంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. కబడ్డీ ఆటలో ఆకరి అవకాశం ఉన్నప్పుడు డూ ఆర్ డై అంటుంటారు. అలాగే జగన్ కూడా అందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనికి మొదటి అస్త్రంగా నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించారు. దీని ద్వారా మిగిలిన వారిని భయపెట్టవచ్చని ఆయన భావించారు. ఇక ఈ నెల మూడవ తేదీ అందరు ఎమ్మెల్యేలను అమరావతికి పిలిచారు. పని తీరు బాగా లేనివారికి హెచ్చరికలు జారీ చేస్తారని తెలిసింది. అలాగే నలుగురు మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం కల్పిస్తారని వార్తలు వస్తున్నాయి. కొత్తగా కమ్మ సామాజిక వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి ఇస్తారని అంటున్నారు. అలాగే పనితనం బాగా లేని వారిని పక్కన పెట్టి కొత్త వారికి టిక్కెట్లు ఇస్తారని ప్రచారంలో ఉంది. అయితే దీనివల్ల ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్టు అవుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. టిక్కెట్టు రానివారు పార్టీకి ద్రోహం చేసి ఓడిస్తారని భావిస్తున్నారు. భయపడి వారికి టిక్కెట్టు ఇచ్చినా ప్రయోజనం లేదంటున్నారు. మార్పు కోరుకుంటున్న ప్రజలు టిడిపి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కాగా ఎన్నికల్లో బాగా డబ్బు పంచడం, దౌర్జన్యం చేయడం, కులాలను రెచ్చగొట్టడం లాంటి అక్రమాలు చేయాలని జగన్ ఎత్తుగడ వేస్తున్నారని అంటున్నారు.ఏ ఆయుధం పనిచేయక పోతే ఓడిపోయి మళ్ళీ ఐదేళ్ల వరకు పోరాటం చేయడానికి మానసికంగా సంసిద్ధం అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు వైకాపాకు 247 మంది ఎమ్మెల్యేలు,47 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు.లోక్ సభలో 22 మంది, రాజ్యసభలో తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి అధికారం కూల్పోయినా ప్రతి పక్షంగా ఉండి పోరాడాలని చూస్తున్నారు. అయితే ఓడి పోయిన మరుక్షణం పార్టీలో ఒక్కరు కూడా మిగలరని సీనియర్ నాయకులు అంచనాలు వేస్తున్నారు. ఇప్పుడు జగన్ పరిస్తితి కురుక్షేత్ర సంగ్రామంలో ఆకరి దశలో దుర్యోధనునిలా ఉంది. యుద్ధంలో అందరినీ పోగొట్టుకున్న దుర్యోధనుడు భయపడి మడుగులో దాక్కుంటారు. భీముడు అక్కడికి వచ్చి హేళన చేయడంతో అహం చంపుకోలేక బయటికి వస్తారు. యుద్ధం చేస్తే మరణం తప్పదు, చేయక పోయినా బంధీగా బ్రతకాలి అన్నది కళ్ళ ముందు కనిపిస్తుంది. సర్వం కోల్పోయి బ్రతకడం కంటే యుద్ధమే మేలని భావిస్తారు. ఇప్పుడు జగన్ పరిస్తితి అలాగే ఉంది. ఒక్కో వర్గం ప్రజలు, ఒక్కొక్కరుగా పార్టీ నేతలు ఆయనకు దూరం అవుతున్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు తిరుగుబాటు ప్రారంభించారు. ప్రాణానికి ప్రాణం అని చెప్పుకునే ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయవలసి వచ్చింది. రెండవ నాయకునిగా ఉన్న విజయసాయి రెడ్డి దరిదాపుల్లో కనిపించడం లేదు. సజ్జల రామకృష్ణా రెడ్డిని దూరం పెట్టాలని భావిస్తున్నారని సోషియల్ మీడియా కోడై కూస్తోంది. వీరి స్థానంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూర్చోబెడతారని తెలిసింది. తాను ఇక నుంచి జగన్ కు తోడుగా ఉంటానని, ఎన్నికల్లో పోటీ చేయనని శుక్రవారం చెవిరెడ్డి పాకాలలో చెప్పారు. అన్ని అంశాలను పరిశీలిస్తే 2024 ఎన్నికల తరువాత జగన్ సింగిల్ గా మిగిలి పోతారని చెప్పక తప్పదు.



డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి



తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్.

## ఓటమి భయంతో పిచ్చి కూతలు: టిడిపి ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు



ఓటమి భయంతో వైసీపీ నేతలు పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారు. నోరు ఉంది కదా చెత్తవాగుడు వాగితే ప్రజలే కర్రు కాల్చి నోటిపై వాత పెడతారు. చంద్రబాబు నాయుడు నరబలి చేశారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. మనుషుల్ని చంపి ఆస్తులు కబ్జా చేసే వైసీపీ నేతలకే అలాంటి ఆలోచనలు వస్తాయి. పేదల రేషన్ బియ్యం బొక్కేసి పందిలా బలిసిన మధుసూధన్ రెడ్డి పిచ్చి కూతలు కూస్తున్నారు. అధికారం కోసం సొంత బాబాయిని దారుణంగా చంపిన నీచ చరిత్ర మీ జగన్ ది. నాడు వివేకాను చంద్రబాబు నాయుడు చంపాడన్నారు, నేడు నరబలి ఇచ్చారంటున్నారు. నాలుక మడతేయటం. గొడ్డలితో సొంత మనుషుల్నే నరబలి ఇవ్వటం వైసీపీ సంస్కృతే. చంద్రబాబు నాయుడు నరబలి ఇవ్వటం కాదు, మీ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీ నేతలే ప్రజల చేతిలో బలవ్వటం ఖాయం

## రాష్ట్రంలో రౌడీ పాలన: పిల్లి మాణిక్యరావు



రాష్ట్రంలో దారి దోపిదారులు, గుండాల పరిపాలన జరుగుతా ఉంది. అసెంబ్లీ, శాసన మండలి,జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, కార్పొరేషన్, పంచాయతీ ఆఫీస్ ఏదైనా సరే... ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక భౌతిక దాడులకు తెగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. నిన్న తెనాలిలో టెండర్ల విషయంలో ప్రశ్నించిన టిడిపి వైశ్య కౌన్సిలర్ యుగంధర్ ను.... వైసీపీ కౌన్సలర్లు అత్యంత దారుణంగా కొట్టి,గొంతుపిచికి చంపబోయారు. ఎమ్మెల్యే శివకుమార్ తెనాలిలో గంజాయి వ్యాపారం, దళితుల ఇళ్ల పేరు మీద కోట్ల రూపాయల దోపిడీ, ఇసుక దందా గురించి ఎక్కడ ప్రశ్నిస్తారు అని ముందుగానే ఈ దాడి చేయించినట్టుగా అర్థమవుతుంది. నిన్ననే అమరావతి రాజధాని కి మద్దతుగా నిలబడ్డ ప్రతిపక్ష నేతలపై దారిలో కాపుకాసి, పోలీసుల సహాయంతో కారులను ఆపి, దారి దోపిడీదారుల తరహాలో నందిగామ సురేష్ సమక్షంలో అత్యంత దారుణంగా దాడికి పాల్పడ్డారు. మొన్న అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే వీరంజనేయస్వామి పై అత్యంత పాచివిక్రమమైన దాడి చేశారు. జగన్ రెడ్డి పరిపాలనలో శాసనసభలు, శాసన మండలిలు, ప్రజా సమస్యల పరిష్కరం కోసం ఉన్న వేదికలను భౌతిక దాడులు చేసే ప్రదేశాలుగా వైసిపి గుండాలు మలుచు కుంటున్నారు. దళిత డాక్టర్ అచ్చన్నాను వైసీపీ గూండాలు కిడ్నాప్ చేసి చంపి కుటుంబ సభ్యులకు తెలియకుండానే పూడ్చే స్థాయికి దిగుతున్నారంటే వైసిపి రౌడీ రాజ్యానికి అంతే లేకుండా పోతుందని అర్థం చేసుకోవచ్చు. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ నాయకుడు అవ్వటం వల్లే వాళ్ల ఎమ్మెల్యేలు మంత్రులు కౌన్సిలర్లు ముఠా నాయకుల్లా వ్యవహరిస్తున్నారు. ప్రజల్లో తిరుగుబాటు వస్తుంది వీళ్ళు చేస్తున్న ప్రతి దాడికి ప్రతిఘటన తొందరలోనే ఉంటుంది.

## ఫ్రీజింగ్‌ను వెంటనే ఎత్తివేయాలి




ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ గ్రామపంచాయతీ నిధుల వినియోగం పైన రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఫ్రీజింగ్ ను వెంటనే ఎత్తివేయాలి. గ్రామపంచాయతీల ఖాతాలలో ఉన్న మొత్తం అన్ని రకాల నిధులను విద్యుత్ బిల్లులకు మాత్రమే చెల్లించాలని 10 రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిరంకుశ ఉత్తర్యులను వెంటనే రద్దు చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసారు. సర్పంచులేవ్వరు పంచాయతీల విద్యుత్ బిల్లులు చెల్లించవద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షు రాలు లక్ష్మీ ముత్యాలరావులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు విశాఖ నగరంలోని బీవీకే కాలేజ్ సెంటర్ దగ్గర, పబ్లిక్ లైబ్రరీ మీటింగ్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల, గ్రామ పంచాయతీల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశత్వాన్ని ఖండిస్తూ మాట్లాడిన బాబు రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావు లు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 12918 గ్రామపంచాయతీల సర్పంచులు ఎవ్వరు పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని, ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 14, 15 వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకి పంపించిన రూ.,8660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి తన సొంత అవసరాలకు వాడివేసుకుందని, అదేమంటే ఆ డబ్బులు కరెంటు బకాయిల కింద జమ చేసుకున్నామని చెబుతూనే, మరలా కరెంట్ బిల్లులు కట్టమని సర్పంచ్ల పై అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారని, అయినా అసలు గత ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఉచిత విద్యుత్ని ఇచ్చారని, ఈ ప్రభుత్వం దానిని విస్మరిస్తూ ఏవో కుంటి సాకులు చెబుతూ పంచాయతీలకు కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్ళీ ఐస్తుందని, అలాగే 15 వ ఆర్థిక సంఘం ద్వారా 2022 - 23 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కేటాయించిన రూ., 2,020 కోట్లు వచ్చినాయా? వస్తే ఆ నిధులు ఏమయ్యాయి? లేదా గతంలో 8660 కోట్లు దొంగిలించి వేసినట్లే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను కూడా దొంగిలించి వేసిందా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన రాజేంద్రప్రసాద్. అదేవిధంగా ఈ క్రొత్తగా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.,2,020 కోట్లు, గతంలో రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన 8660 కోట్లను వెంటనే మా పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని, అలాగే గ్రామపంచాయతీల ఖాతాల్లో ఉన్న అన్ని రకాల నిధులను కరెంటు బిల్లుల క్రింద జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రాజేంద్రప్రసాద్ అన్నారు.

లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

అదేవిధంగా మా ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం యొక్క డిమాండ్లు అయినటువంటి...

1) సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం మరియు కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ.,8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల పి.ఎఫ్.ఎమ్.ఎస్ ఖాతాల్లో జమ చెయ్యాలని...

2) గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని....

3) సర్పంచులకు , ఎంపీటీసీ లకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పీటిసి లకు రూ. 30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని....

4) ఉపాధి హామీ నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలని....

5) పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని..

6) గత మూడు న్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని...

ఇలా న్యాయబద్ధమైన మా 12 డిమాండ్ల సాధన కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

ఈ కార్యక్రమం లో పుసులూరి నరేంద్ర గౌరవాధ్యక్షులు తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ,బిర్రు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ , వై వినోద్ రాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్,ఆనపు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల్లో 21,571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డికి చీమకుట్టినట్టుగా లేదు.

– పల్లా శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు

## చిరంజీవిది ఉన్నత వ్యక్తిత్వం : కేసినేని నాని





చిరంజీవి లాంటి వ్యక్తుల అవసరం శాసన మండలికి, ప్రస్తుత సమాజానికి చాలా అవసరం ఉందని, ఆయన ఉన్నత వ్యక్తిత్వంకలిగిన వ్యక్తి అని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని అన్నారు. కేశినేని భవన్‌లో తనను మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఒక టీచర్ గా గ్రూప్1 ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సుమారు యాభై వేలమంది యువతి యువకులకు విద్య అందించి వారి కల నిజం చేసిన వ్యక్తి చిరంజీవిరావు అని కొనియాడారు. ముప్పై నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవడం పార్టీకి శుభసూచకమన్నారు. చిల్లర వ్యక్తులను పదవులు ఇస్తే చట్ట సభల విలువలు దిగజారిపోతాయని, చిరంజీవి లాంటి మేధావులు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం వల్ల చట్ట సభల విలువ మరింత పెరుగుతుందని, ప్రజల్లో గౌరవ మర్యాదలు పెరుగుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ చిరంజీవి రావు మాట్లాడుతూ ఆత్మీయ సత్కారం చేసిన ఎంపి కేశినేని నాని టీడిపి కుటుంబ సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, రఘు వర్మ, టీడీపీ అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, టీడీపీ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, సారేపల్లి రాధాకృష్ణ, పెందుర్తి శ్రీనివాస్, కాకు మల్లికార్జున యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగ జగదీష్



జగన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులను ఎన్నికల్లో హామీ ఇచ్చి వారిని ఇప్పుడు నట్టేట ముంచారని ఉపాధి కల్పన శూన్యమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం మూడు ఉద్యోగాలు విరుచుకు పడ్డారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 33, వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను ఆశల పల్లకి ఎక్కించి నెట్టేట ముంచేసారని, సీఎంఐఈ లెక్కల ప్రకారం 2016-19 తో పోల్చి చూస్తే 2019-23 పని దొరికిన వ్యక్తుల సంఖ్య 22 లక్షలకు తగ్గిందని అదే సమయంలో 15 ఏళ్ల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులు సంఖ్య 27 లక్షలకు పెరిగిందని పని చేయగలిగే వ్యక్తుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఉద్యోగ కల్పన మాత్రం శూన్యమని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి యువత ఎదురు చూస్తున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె బాబర్ జిల్లా అధికార ప్రతినిధి కడిమిశెట్టి నర్సింగరావు జిల్లా కార్యదర్శి కుప్పిలి జగన్మోహన్ జిల్లా టి ఎన్ టి యు సి కార్యదర్శి బుద్ధ భువనేశ్వర్ రావు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉంది : పల్లా శ్రీనివాస్



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని, యువత మంచి మార్గంలో నడవాలి అంటే ఉపాధి అవకాశాలు కల్పించాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం రాక ముందు పాదయాత్ర లో జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగ అవకాశాలు అంటూ ప్రకటనలు చేశారు కాని యువతను మోసం చేశారు. వైసీపీ వచ్చాక నిరుద్యోగ 7.శాతం పెరిగిందని దీనికి కారణం వైసీపీ ప్రభుత్వ విధానమే అని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక హెూదా వస్తే ఉద్యోగ అవకశాలు అన్నారు అధికారంలోకి వచ్చి ఒక్కసారైనా హెూదా కోసం మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలకు కూడా పరిశ్రమలు వెళ్లిపోయిన పరిస్థితి లు వైసీపీ వైఖరి వల్లే జరిగిందని, కార్పొరేషన్స్ తరుపున యువతకు ఆర్థిక సహాయమే లేదన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాని అధోగతి పాలుచేశారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు తెలుగు యువత అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రత్నకాంత్ చింటూ పాల్గొన్నారు.



నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పుత్తడి గైరంపేట మరియు పాకలపాడు గ్రామాల్లో "ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నాయకులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జిలు మరియు కార్యకర్తలు.

## ఆదివాసీ గిరిజనులు, గిరిజన సంఘాలకు బంద్‌కు పిలుపు



బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానంకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ గిరిజనులు గిరిజన సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంలో వారితో పాటు ఆ బంద్ కు గిరిజన మహిళగా, గిరిజన ప్రాంత నాయకురాలిగా తెలుగుదేశంపార్టీ ఇంచార్జీ శ్రీమతి తోయక జగదీశ్వరి వారికి పూర్తి మద్దతు తెలియజేశారు. అసెంబ్లీలో ఉండి కూడా ప్రభుత్వ పెద్దల వద్ద ప్రాపకం కోసం కనీసం కూడా అడగని గిరిజన ఎమ్మెల్యే గిరిజన శాఖామంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీలో చేపట్టారు.

## వైసిపిని వీడి టిడిపిలోకి చేరిన నేతలు : కోండ్రు మురళి మోహన్



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో వంగర మండలం ఓని అగ్రహారం గ్రామంలో శనివారం నాడు వైసీపీ పార్టీకి చెందిన మజ్జి శ్రీనివాసరావు మరియు పలువురు కుటుంబాలకు చెందిన రెండు వందల మందిని కోండ్రు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలో మహిళలు దారిపొడవునా మంగళ హారతులు ఇచ్చి ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్‌కు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి సభాప్రాంగణం వరకు ఊరేగింపుగా వెళ్లి స్వాగతం పలికారు, ఆనంతరం కోండ్రు మాట్లాడుతూ,రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై ఘాటుగా విమర్శలు ఘుప్పించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులను దారిని మళ్లించడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటీ పడ్డాయన్నారు. సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంతపాలనను కొనసాగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం,రంగం అభివృద్ధి చెందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశారని కోండ్రు విమర్శించారు.రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగాయన్నారు.వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందన్నారు, ఆంధ్రప్రదేశ్ ను సంక్షోభ పరిస్థితిలో కి నెట్టి రాష్ట్రంలో నిత్యావసర కొనలేని పరిస్థితులకు నెట్టి పదిలక్షలు పైగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య,రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని.నిలకడ లేని పాలనను చేస్తున్నారని కోండ్రు మురళీమోహన్ సీఎం పై మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే రైతులకు మళ్ళీ మంచిరోజులు వస్తాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని, అయితే గిట్టుబాటు ధరలు రావటం లేదని అన్నారు. మండల నాయకులు మరియు రాజాం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువతకు ఉద్యోగాలు లేవు, రాష్ట్రానికి పెట్టుబడులు లేవు, రాష్ట్రంలో అభివృద్ధి లేదు. బడ్జెట్‌లోను నిరుద్యోగభృతికి కేటాయింపులు లేవు. దశాదిశ లేని రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే టిడిపి తిరిగి అధికారంలోకి రావాలి.

- గన్ని వీరాంజనేయులు,ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు

# టిడిపి హయాంలోనే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన : మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభించాయని, ప్రస్తుతం నిరుద్యోగ యువత తీవ్రంగా కలత చెందుతుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ ఎన్ వర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా తెలుగు దేశం పార్టి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఎంవోయూ లే జగన్ ప్రభుత్వం కొత్తగా ఎంవోయూ చేసినట్లుగా తిరిగి చూపిస్తోంది. కియా సంస్థ ఇందుకు ఉదాహరణ. జాబ్ క్యాలెండర్ చెప్పి ఒక్క ఉద్యోగం కల్పించలేదు. తెలంగాణ లో అధిక పెట్టుబడులు వచ్చాయి దానికంటే అధికంగా పెట్టుబడులు చంద్రబాబు హయాంలో వచ్చాయి. నిరుద్యోగ యువత నిరుత్సాహం తో ఉంది.బ్రాందీ షాపులు, మాంస విక్రయ కేంద్రాల్లో తప్ప ఎక్కడా యువత కు అవకాశాలు కల్పించలేదని అన్నారు. కాకినాడ నగర మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. విశాఖలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సు యువతను మోసగించడానికే



నన్నారు.రాష్ట్రంలోని ఎసిఈజెడ్ లలో వాటాలన్ని రెడ్డి సామాజిక వర్గానికి వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, యువతకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అల్లుమల్లు విజయకుమార్, కొల్లబత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన జవహర్

రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రసాద్, కొవ్వూరు మాజీ



ఏఎంసీ చైర్మన్ వేగి చిన్నా, చాగల్లు మండల టిడిపి సీనియర్ నాయకులు కరుటూరి సతీష్ , , కోఠారు గాంధీ, కొడవటి మెహన్‌బాబాతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి వెళుతుంది : బొరగం శ్రీనివాసులు



వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి నిరుద్యోగం లో ముందుకు వెళుతుం దని పోలవరం నియోజక వర్గం కన్వీనర్ బొరగం శ్రీనివా సులు అన్నారు. మేనిఫెస్టోలో 98% హామీలు నెరవేర్చామని గొప్పలు చెప్పుకునే, ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు చేసింది శూన్యమని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాట ఇచ్చి, మడం తిప్పారు. పబ్లిక్ సెక్టార్‌లో కానీ, విద్యావ్యవస్థలోగాని, ఎటువంటి నియామకా లు చేపట్టలేదన్నారు. ఈ ప్రభుత్వం. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించి ఉంటే, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, కొన్ని వేల ఉద్యోగాలు భర్తీ అయి ఉండేవ ని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జాబ్ క్యాలెండర్‌నుతో ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసం చేసిన జగన్ : తోట సీతారామలక్ష్మి



జగన్ ప్రతిపక్ష నాయకుడిగా చేసిన పాదయాత్రలో తాను అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలను ప్రతి ఏట జనవరి 1న జాబ్ కాలండర్ ద్వారా భర్తీ చేస్తానని రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేశారని తోట సీతారామలక్ష్మి విమర్శించారు. జిల్లా టిడిపి కార్యాలయం నుండి విడుదలచేసిన పత్రిక ప్రకటనలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పడం వాస్తవం కాదా అన్నారు. సి.ఎం.ఐ.ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రియల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 22 నాటికి 7.7 శాతం పెరిగిందని చంద్రబాబు 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మంది ఉద్యోగాలు కల్పించారని వైసీపీ మంత్రి అసెంబ్లీలో వెల్లడించారన్నారు.జగన్ ప్రభుత్వం కమిషన్ల కక్కుర్తితో మూడున్నర ఏళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆవేదన చెందారు.రాజధాని అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు శ్రీకారం చుడితే జగన్ అమరావతిని నిర్వీరం చేశారన్నారు.

## యువతకు మొండి చెయ్యి చూపిన జగన్ : జ్యోతుల నవీన్



జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత కు ఏదో చేస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు మొండి చేయి చుపారని టీడీపి కాకినాడ పార్లమెంటు అధ్య క్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు. జగన్ యువతకు ఉపాధి ఎక్కడ అధికారం లోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు అని చెప్పారు. ప్రతి యేటా జనవరి 1. న జ్యాబ్ కేలండర్ అన్నారు ఉపాధి లేక ఉద్యోగాలు లేక గత మూడు సంవత్సరాల కాలంలో 21,575 మంది యువత ఆత్మహత్యకు పాల్పడ్డారని పార్లమెంటు సాక్షిగా స్వయంగా కేంద్ర మంత్రి పార్లమెంటులో ప్రస్తావించడం జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని సీఎంఐఈ నివేదిక ప్రకారం రాష్టంలో 2019 నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగ యువత డిసెంబర్ 2022, నాటకి 7.7 శాతం పెరిగిందని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో యువత టిడిపికి వెన్నుదన్నుగా నిలిచి వారి భవిష్యత్తు కు పూల భాట వేసుకోవాలని జ్యోతుల నవీన్ పిలుపునిచ్చారు.

## నిరుద్యోగులను మోసం చేసిన జగన్ : బడేటి చంటి



రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసినట్లే నిరుద్యోగులను కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తటం లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమిట్లో ఫేక్ పెట్టుబడులతో మోసం చేసిన ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్లో అదే విధానాన్ని అవలంబించి అంకెలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగ కల్పన ఊసే లేకుండా పోవడం విచిత్రంగా ఉందని. ఇప్పుడు నిరుద్యోగులకు కూడా వైసిపి ప్రభుత్వ అసలు రంగు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య దాదాపు 11 లక్షలు ఉండగా, ఈ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావన్న నిరాశతో మరో 20 లక్షల మంది ఖాళీగా ఉన్నారని ఆయన చెప్పారు. ప్రస్తుత బడ్జెట్ ని చూస్తే ఉద్యోగ అవకాశాలు లభించవని తేలిపోయిందని, ఒక్క నూతన పరిశ్రమను కూడా తేలేకపోయిన దద్దమ్మ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని బడేటి చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోయ, వాల్మీకుల తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలంలో శాసనసభల్లో బోయ వాల్మీకుల తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని బంధు సమయంలో ఐటీడీఏ ఆవరణలో జిల్లా కలెక్టర్ ద్వారా సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతవరకు సమన్యాయం అని నిలదీశారు. అదేవిధంగా తీర్మానాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ముంగిట రంపచోడవరం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి వంతల రాజేశ్వరి. మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు . మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉద్యోగ సంఘాలు,ఆదివాసి సంఘాలు ,బిజెపి, సిపిఐ, సిపిఎం, జేఏసీ నాయకులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొని నినాదాలు తీయడం జరిగింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాలుగేళ్లుగా జగన్ అన్యాయాలను గమనిస్తున్న ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఎప్పుడు ఈ సైకో పార్టీకి సమాధి కడదామా అని కసిగా ఎదురు చూస్తున్నారు.

- జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

# ఓటమి భయంతోనే వైసిపి దాడులు: ప్రత్తిపాటి



తెనాలిలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా స్వామ్యబద్ధంగా గెలిచిన తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య ఇలాంటి సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నాని మాజీ మంత్రి పుల్లారావు అన్నారు. అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లో నారా లోకేష్ పాదయాత్రలో స్థానిక వైసీపీ శాసనసభ్యుల అవినీతిని ఎండ గడుతున్నాడు దమ్ముంటే వారు అవినీతికి పాల్పడలేదని నిరూపించుకోవాలి కానీ అలా చేయకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు చేస్తున్నారు. అలానే తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు 50,000 మందికి చదువును అందిస్తున్న నాయకుడు పైనే దాడి చేశారు అంటే జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించి ఓటమి భయంతో ఎలాగైనా తన వర్గాన్ని కాపాడుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇలాంటి ప్రయత్నాలు ఎవరు చేసినా రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కన్నాలక్ష్మీనారాయణ, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కేలండర్ ఎక్కడ జగన్? : కొనకళ్ల నారాయణరావు



రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు 2 .30 లక్షల ఉద్యోగాలను, ప్రతి ఈటా జనవరి 1 న జాబ్ కేలెండర్ విడదల చేస్తానని ప్రగల్బాలు పలికిన జగన్ ఇంతవరకు నిరోద్యుగులకు ఒక్క జాబ్ కూడా ఇప్పించని తీరును నిరసిస్తూ మచిలీపట్టణం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయం నందు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎటు చూసినా నిరుద్యోగ యువత ఆర్తనాదాలే వినపడుతున్నాయి.తాను అధికారంలోకి రాగానే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని పలికిన జగన్మోహన్ రెడ్డి నేడు నిరుద్యోగులను నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించడం చేతకాని జగన్మోహన్ రెడ్డి కనీసం నూతన పరిశ్రమలనైనా తెచ్చి వాటి ద్వారా ప్రైవేట్ ఉద్యోగాలనైన ఇస్తాడనుకున్న యువతకు కొత్త పరిశ్రమల తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తన అధికార బలంతో పక్క రాష్ట్రాలకు తరిమివేసి యువత భవితను ప్రశ్నార్ధకంగా మార్చాడు.ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో 21,570 మంది యువత ఆత్మహత్యకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారు.అదేవిధంగా టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఐదు లక్షల 13 వేల మందికి ఉద్యోగ కల్పించారు అన్న వాస్తవాన్ని వైఎస్ఆర్సిపి దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో చెప్పారు. మరి ఇప్పుడు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలకు కల్పించిందోనని ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.నాటి టిడిపి ప్రభుత్వం అమరావతి నిర్మాణం ద్వారా 15 లక్షల ఉద్యోగాలు కల్పన స్వీకారం చుడితే నేడు జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అనే మూడు ముక్కలాట ద్వారా వాటి నిర్వీర్యం చేసి యువత ఉపాధికి గండి కొట్టారు.అదేవిధంగా టిడిపి హయాంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలు ఇచ్చాం కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఒక్క టీచర్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేకపోయారని అన్నారు.

# జగన్ పాలనలో యువత భవిష్యత్ ప్రశ్నార్థకం



అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారని కొండపల్లి పురపాలక అధ్యక్షుడు చుట్టుపదుల శ్రీనివాసరావు అన్నారు. శనివారం కొండపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశారు అని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చాం. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదు. ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చాం. జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి, అక్రమ కేసులతో స్కిల్ డెవలప్ మెంట్ ని నిర్వీర్యం చేశారు అని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారు? ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారు ? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి (ముఖ్యమంత్రి యువనేస్తం) ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారన్నారు.



తెనాలి పట్టణంలో 38వ వార్డు లో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్.



తెనాలి నియోజకవర్గ మల్లెపాడు గ్రామంలో అత్తోట సుబ్బారావు, సోమసుందరపాలెం గ్రామంలో కాటూరి కావ్య, కాటూరి అవినాష్, హాఫ్ పేట గ్రామంలో వల్లూరి శంకరరావు, దావులూరు గ్రామంలో కోట శివన్నారాయణకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున పింఛన్ అందజేసారు.



## ఓటమి భయంతో హడలిపోతున్న జగన్: జీవీ

ఓటమి భయం కళ్ళ ముందు కనిపిస్తోంది ఈ జాదూరెడ్డికి! అందుకే ప్రజల హక్కులను హరించి, మళ్ళీ గద్దెనెక్కాలని చూస్తున్నాడు.. దానికోసం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కు విషయంలో కూడా అక్రమ తొలగింపులు, అనర్హత చేర్పులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడు ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి. అని మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జివి ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వినుకొండ పట్టణంలో శనివారం ఓట్ల తొలగింపుపై నిరసన వ్యక్తం చేస్తూ పాదయాత్ర నిర్వహించారు.



## రైతులను ఆదుకోవాలి

జగ్గయ్యపేట నియోజకవర్గంలో అకాల వర్షానికి దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న పంటలను టిడిపి నేతలు. రైతులతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి , జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఏదైతే అకాల వర్షానికి రైతులు నష్టపోయారో ప్రభుత్వం వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అంచనాలను తయారుచేసి రైతుకి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులతో ఉద్యోగ కల్పన వస్తుంది కానీ వైసీపీ ప్రభుత్వంలో రెండు కరువయ్యాయి. రాష్ట్రంలో నేటికీ దాదాపు 11 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. క్షేత్ర స్థాయిలో అడ్రస్‌లేని ఉపాధి కల్పన
– మాలేపాటి సుబ్బనాయుడు, కావలి నియోజకవర్గ ఇంచార్జ్

## బోయ, వాల్మీకులను ఎస్టీలోకి చేర్చడంపై బంద్‌కు పిలుపు : కిడారి శ్రావణ్ కుమార్



అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం ఏజెన్సీ ముఖద్వారం చిలకల గెడ్డలో ఏర్పాటు చేసిన ఉద్యమ శిబిరంలో బోయ వాల్మీకు కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ వైసీపీ ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేయాడాన్ని నిరసనగా జేఏసీ. అఖిల పక్షం ఆదివాసి సంఘాలు ఏజెన్సీ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఏజెన్సీ ముఖాద్వారం చిలకలగెడ్డ ఉద్యమ శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు చట్టాలు కాలరాసే క్రమంలో వైసీపీ ప్రభుత్వం బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే కుట్రలో భాగమేనని బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వైసీపీ ప్రభుత్వం తీర్మానం చేయడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. భావితరాల భవిష్యత్తును కొనసాగించడం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్పించే తీర్మానాన్నీ ఉపసంహరించాలని మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్య క్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు జెడ్పీటీసీ సీదరి గంగరాజు వైస్ ఛైర్మన్ అప్పారావు పార్లమెంట్ కార్యదర్శి సుందర రావు ఎన్ ఆర్ పురం సర్పంచ్ రామయ్య వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుష్పనందం టీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణ్ క్రిష్ణ రవీంద్ర ప్రసాద్ జేఏసీ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలనాయకులు పాల్గొన్నారు.

## అబద్ధాలు, అర్ధసత్యాలతో నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ - టీడీపీ జిల్లా నాయకులు



ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత బడ్జెట్‌లో అబద్ధాలు, అర్ధసత్యాలతో ఇచ్చిన హామీలతో తీవ్రంగా నష్టపోతున్న నిరుద్యోగ యువత అనే అంశంపై టిడిపి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం జరిగి ంది. ఈ కార్యక్రమంలో ముందుగా మాట్లాడిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు కామేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అని ఈ ప్రభుత్వ హయాంలో భారీ ప్రాజెక్టుల సంఖ్య గణనీయంగా తగ్గిందని ప్రభుత్వ లెక్కల ప్రకారమే2018-19 లో గ్రోత్ రేట్ 32.1% ఉన్న ఈ సంఖ్య 2021-22 నాటికి మైనస్ 10.4%కి పడిపోయింది అని. అభివృద్ధిలో వెనుక బాటుతనం రాష్ట్రానికి శాపంగా మారిందని. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలపై, ప్రభుత్వ చర్యలను తప్పు పట్టిన వారిపై దౌర్జన్యం చేయడంలో ప్రగతి పథంలో దూసుకు పోతుందని ఎద్దేవా చేసారు. టీడీపీ సీనియర్ నాయకుడు నల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు వాలంటీరీల పేరుతో శ్రమదోపిడి చేస్తుందని దిక్కుతోచని స్థితిలో గ్రాడ్యుయేట్లు నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ కి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. మరో నాయకుడు జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషాబేగ్ మాట్లాడుతూ ఈ వైసీపీ అసమర్థ ప్రభుత్వ విధానాల మూలంగా రాష్ట్ర ప్రగతి 25 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని 20 లక్షల మంది నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఏర్పడిందని. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి, అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడుని సీఎంని చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు.

## యువత మేలుకో - ఉపాధి కోసం పోరాటం చేద్దాం!



ఆంధ్ర రాష్ట్ర యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు నిర్వీర్యం చేసిన జగన్ యువతను మోసం చేశారని రాష్ట్ర తెలుగు యువత ప్రధానకార్యదర్శి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లలో ఉన్న కోట్ల నిధులు దారి మళ్లించి దళిత గిరిజన బహుజన ప్రజలను మోసం చేశారన్నారు. ప్రభుత్వ రంగంలో నాలుగు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అధికారంలోకి రాగానే నాలుగు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని అసమర్థ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ప్రవేటు రంగాల్లో ఉపాధి కల్పించలేని ముఖ్యమంత్రి యువత పాలిట ద్రోహి గా మిగిలి పోతారన్నారు. యువ నాయకులు లోకేష్ బాబు అధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ ఉద్యమిస్తోందని. యువతకి ఉపాధి కల్పిస్తోందని ఆయన అన్నారు.

## పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం నారాయణరెడ్డి పాదయాత్ర అభినందనీయం : ఉగ్రనరసింహారెడ్డి



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఆరవ రోజుకు చేరింది. ఈరోజు పాద యాత్రలో కొనకనమిట్ల మండలం లోని తన్నీరువారి పల్లి, కాట్రగుంట, ఓబుల్ రెడ్డి పల్లి, పేరారెడ్డిపల్లి, వెంగళపల్లి, గరిమెనపెంట, పాతపాడు, గొట్లగట్టు గ్రామాల్లో జరిగింది. ఈ పాదయాత్రకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు జ్యోతుల నెహ్రూ పాతపాడు గ్రామం వద్ద పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. పాదయాత్రకు సంఘీభావంగా కనిగిరి మాజీ శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి విచ్చేసి మూడు కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొని గొట్టగట్టులో ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు నకిలీ మద్యం వ్యాపారం చేస్తున్నారని ఈ నకిలీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఈ ప్రభుత్వానికి స్వలాభంపేక్ష ముఖ్యమని తెలియజేశారు. వెలిగొండ ప్రాజెక్టు గురించి కందుల నారాయణ రెడ్డి గతంలోనే అనేక పోరాటాలు చేసి రెండవ టన్నెల్ సాధించాడని ఇక మార్కాపురం జిల్లా విషయంలో అనేక పోరాటాలు చేశారని ఇప్పుడు పాదయాత్ర చేయడం సంతోషకరమని రాబోయే టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రత్యేక జిల్లా సాధిస్తామని తెలియజేశారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడు తూ నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిద్దాం అని కంకణ బద్ధులై పనిచేస్తున్నారని వారి శ్రమ ఊరకే పోదని వారు తమ కుటుంబ సభ్యులని తెలియజేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## జగన్ పాలనలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు : నెల్లూరు ఇంచార్జి షేక్ అబ్దుల్ అజీజ్

ఆంధ్ర రాష్ట్రంలో నేటికి దాదాపు 11 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. గత మూడేళ్లలో 21 వేల మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర పాలనను జగన్మోహన్ రెడ్డిని చూసి పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదని నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన, ఆధ్వర్యంలో నిర్వహించిన శాసనమండలి సభ్యుల అభినందన సభకు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్, భూమి రాంగోపాల్ రెడ్డి లను సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలన్న లక్ష్యంతో క్లస్టర్ ఇంచార్జిల దగ్గర నుంచి బూత్ కన్వీనర్ ల వరకు అందరూ ఎవరి పని వారు చేసుకుంటూ సమిష్టి విజయం సాధించారని తెలిపారు. శ్రమతో పాటు తెలివి కూడా ఉపయోగిస్తే విజయం తప్పక వరిస్తుందన్న దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని తెలిపారు. మనం పోరాడేది ఒక దుర్మార్గుడితోనని జగన్మోహన్ రెడ్డి దగ్గర వాలంటీర్ వ్యవస్థ ఉంటే అందుకు దీటైన వ్యవస్థ మన వద్ద ఉందని, వారి వ్యవస్థ జీతం ఆలస్యమైతే పనిచేయదని మన వ్యవస్థ కుటుంబ సభ్యుల్లా పని చేసే సైనికులని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అందరిలో ఒక ఊపును తెచ్చిందని. ప్రజల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చుకోవాలన్న ఆలోచన మొదలైందని ఈ గెలుపుతో మనం మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి ,డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.
- ఆర్.శ్రీనివాస రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు



## శింగనమలలో లోకేష్ పాదయాత్ర ఏర్పాట్ల పరిశీలన



అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో గార్లదిన్నె, శింగనమల మండలాల్లో యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సభాస్థలిని, బస చేసే ప్రాంతాలను,రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమిటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి,ఆలం నరసానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కూళ్ళాయప్ప, యం.ఆదినారాయణ, టీయస్ యస్ యఫ్ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి బండి పరుశురాం,బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, దండు ప్రకాష్, రంగస్వామి, పుల్లయ్య తదితరులు.

## పల్లె రఘునాథ్‌రెడ్డిపై దాడి దారుణం: టిడిపి నాయకులు

పుట్టపర్తి పట్టణంలో వైసిపి నాయకులు .మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై మరియు తెదేపా నాయకులపై రాళ్లూరువ్వడం చెప్పులు విసరడం చాలా దారుణం అన్నారు .ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు .ఈ దాడికి పాల్పడిన వైసిపి రౌడీలను అల్లరి మూకలను. వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము .లేనిచో తెదేపా నాయకులు , కార్యకర్తలతో కలిసి నిరసనలు చేపడతమని రొళ్ల మండలం తెదేపా నాయకులు కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ దాసిరెడ్డి మండల



ప్రధాన కార్యదర్శి జీకే ఈరన్న కిష్టప్ప మాజీ ఎంపీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ తెలుగు యువత అధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు

## ధర్మవరంలో యువగళం పాదయాత్రకు సంఘీభావం



ధర్మవరం నియోజకవర్గం 57వ రోజు యువగళం పాదయాత్ర వేలాదిమంది నాయకులు కార్యకర్తలు మధ్య కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 10 కిలోమీటర్ల మేరకు జనసంద్రంగా మారింది. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం



హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారు తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా ఈ రోజు హిందూపురం మునిసిపల్ 25, 28 వ వార్డు%శ్రీ% కోట ఏరియా నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి శివ కుమార్,క్లస్టర్ ఇంఛార్జి రాఘవేంద్ర , మాజీ వైస్ చైర్మన్ రాము,అమర్నాథ్, బాబి,తిరుపతయ్య,మురళి స్వామి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులను నట్టేట ముంచిన వైసిపి

జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో నిరుద్యోగులను నట్టేట ముంచిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి రాగానే 2.30లక్షల ఉద్యోగుల భర్తీ,ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరోద్యోగులని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక ,రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక .స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది. టిడిపి హయాంలో 2 సార్లు డిఎస్సి నిర్వహించి 18 వేల



ఉద్యోగాలిచ్చాం. కానీ ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయ లేదు అన్నారు. కమీషన్ల కక్కుర్తితో 4 ఏళ్లుగా 17 లక్షల కోట్లు పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు బాబు నాయుడు గారు ప్రతి నెల 6 లక్షల మంది నిరోద్యగ యువతకు 2 వేల రూపాయలు నిరోద్యగా భృతి ఇస్తే,జగన్ రెడ్డి దాన్ని రద్దు చేసారని అన్నారు. 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్ర మెడలు వంచి సాధిస్తామన్న ప్రత్యేక హెూదా ఏమైందని? ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## పల్లె రఘునాథ్‌రెడ్డిపై దాడి సిగ్గుచేటు:

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పుట్టపర్తి పట్టణంలో వైసిపి నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై మరియు తెదేపా నాయకులపై రాళ్లూరువ్వడం చాలా దారుణం అన్నారు .ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర తెదేప ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు .ఈ దాడికి పాల్పడిన వైసిపి రౌడీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రతి నియోజకవర్గంలో నుండి తెదేపా నాయకులు , కార్యకర్తలతో కలిసి పుట్టపర్తి జిల్లాలో నిరసనలు చేపడతమని తెలియజేశారు.



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని దస్తగిరి పేట లో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఇంచార్జి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి .

## పల్లె రఘునాథ్‌రెడ్డిపై దాడి హేయం



పుట్టపర్తి పట్టణంలో వైసిపి నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై మరియు తెదేపా నాయకులపై రాళ్లూరువ్వడం చెప్పులు విసరడం చాలా దారుణం అన్నారు .ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు .ఈ దాడికి పాల్పడిన వైసిపి రౌడీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .లేనిచో ప్రతి నియోజకవర్గంలో నుండి తెదేపా ఎస్సీ సెల్ నాయకులు , కార్యకర్తలతో కలిసి పుట్టపర్తి జిల్లాలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు.



కర్నూల్ పట్టణాన్ని ఆనుకుని ఉన్న జగన్నాథ గట్టు పరిసరాల్లో అక్రమ మట్టి తవ్వకాలను ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించిన పాణ్యం నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరితరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సీఎం జగన్ మాదిరిగానే వైసీపీ కౌన్సిలర్లు కూడా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. దీనికి నిదర్శనమే గుంటూరు జిల్లా తెనాలి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో వైశుద్యైన టీడీపీ కౌన్సిలర్ యుగంధర్ పై దాడి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందని టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని. ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో 21 575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారు. సిఎంఐఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4. 0 శాతం ఉన్న నిరుద్యోగ్యిత శాతం డిసెంబర్ 22 నాటికి 7. 7 అతనికి పెరిగింది. టీడీపి ప్రభుత్వ పాలనలో ఐదేళ్లలో 5. 13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని వైసీపీ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో చెప్పారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేకపోతున్నారని అధికారంలోకి రాగానే 2. 30 లక్షల ఉద్యోగాల భర్తీ అన్నారు. మాట తప్పారు. కమిషన్ కక్కుర్తి వల్ల రాష్ట్రంలో మూడున్నర ఏళ్లలో 17 లక్షల కోట్ల



పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకి తరలి పోవడంతో. 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టినట్టు అయిందని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్మోహన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశారు. టిడిపి హయంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలు ఇచ్చారు. కానీ ప్రత్యేక మెగాడీఎస్సీ అన్న జగన్మోహన్రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేకపోయారు. ఐటీ అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 64 వేల ఉద్యోగాలు గత ప్రభుత్వం కల్పించింది. ఈ ప్రభుత్వం ఐటీ కంపెనీలను తరిమేసి. అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ నిర్వీర్యం చేసారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తామని మాట తప్పారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు 2, 000 నిరుద్యోగ భృతి ఇస్తే, వైసిపి ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల ద్వారా యువతకు సబ్సిడీ ఉపాధి. బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకే రాష్ట్రంలో యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసగా మారి జీవితాలను పాడు చేసుకుంటు న్నారని. 2021లో గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై ఏపీలోనే 571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఎన్సీఆర్బి నివేదిక చెబుతోంది. జగన్మోహన్ రెడ్డి అసమర్థ, చేతకాని పాలన వలన రాష్ట్రంలో ఈ పరిస్థితి దాపురించింది. ఇకనైనా ఈ ప్రభుత్వం యువతను మోసం చేయడం మాని. వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సత్యానంద రావు డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంతో అమలాపురం పార్లమెంట్ యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, జిల్లా కార్యదర్శి మానబత్తుల ఆనందరావు, రావులపాలెం మండల యువత అధ్యక్షులు మేడపాటి కాసురెడ్డి, ఆత్రేయపురం మండల యస్. సి. సెల్ అధ్యక్షులు పాలంగి రవిచంద్ర, , కొత్తపేట నియోజకవర్గ బి. సి. సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టూరి శ్రీను. యూనిట్ ఇంచార్జీ దండు విజయరామరాజు, కుసుమే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు భరోసా యువగళం పాదయాత్ర: కాల్వ




ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తును నాశనం చేస్తు న్నాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఆయన అనంతపురంలో విలేకర్లతో మాట్లాడారు. జగన్ తన ఎన్నికల మేనిఫెస్టోలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి దారుణంగా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీ మేర కు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఎందుకు విడు దల చేయడం లేదని ప్రశ్నించారు. అపద్దపు మాటలతో, తప్పుడు వాగ్దానాలతో జగన్ నాలుగేళ్లు కాలయాపన చేశాడన్నారు. చిత్తశుద్ధితో యువత సమస్యలు పరిష్కారం చేయాలనే ఆలోచన, భావన సీఎం. కు లేకపోవడం బాధ్య తారాహిత్యమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తొలి మూడేళ్ల పాలనలో 21.575 మంది యువత బలవన్మర ణానికి పాల్పడ్డారని, ఒక ఎంపీ అడిగినా ప్రశ్నకు పార్లమెంట్ సాక్షిగా కేంద్రప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. జగన్ రెడ్డి దుర్మార్గ పాలన వల్లే బతుకు భారమై, భవిష్యత్తు అంధకారమై వేలాది మంది యువకులు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు.రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గంజాయికి అడ్డాగా మార్చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా వైసీపీ నాయకులే గంజాయి స్మగ్లర్లుగా మారి, యువతను మత్తులో దింపి వారి భవిష్యత్తును సర్వ నాశనం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 571 మంది యువతీ, యువకులు మత్తు పదార్థాలకు బానిసలై ప్రాణాలు పోగొట్టుకు న్నారని ఎన్.సి.యర్.బి నివేదిక స్పష్టం చేసిందన్నారు. జగన్ వికృత చేష్టలతో ఒకవైపు పరిశ్రమలు రాకుండా పోవడంతో పాటు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు. సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసి. ప్రాజెక్టు పనులను పూర్తిగా నిలిపివేసి రాష్ట్రాన్ని అంధకారంగా మార్చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు.

## చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యం : కోటంరెడ్డి

అస్థవ్యస్థంగా మారిన ఆంధ్రప్రదేశ్ తిరిగి గాడిలోకి రావాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలుగుదేశం పార్టీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆ పార్టీ నేత నావూరు శైలేంద్ర బాబు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులైన శైలేంద్ర బాబు నెల్లూరు 34 వ డివిజన్ లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తామంటూ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ఇంకా బలోపేతం చేసేందుకు



అందరం కలిసి ముందుకు వెళదామంటూ వెల్లడించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే వరకూ ప్రతీ ఒక్కరూ విశ్రమించకుండా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, తాటి వెంకటేశ్వర రావు, మెట్టు క్రాంతి కుమార్, తోట సునీల్, చంద్ర, శశిధర్, చిన్న మస్తాన్, హజరత్ నాయుడు, బత్తల కృష్ణ, బండి రమేష్, వెంకట రమణయ్య, మామిడి శివ, అక్బర్, అరుణమ్మ పాల్గొన్నారు.

## తర్లుపాడు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర



ప్రకాశం జిల్లా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజా చైతన్య యాత్ర చేపట్టి సుమారు ఆరు రోజులు అవుతుంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామానికి మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేస్తూ తీసుకున్న నిర్ణయం సరికాదని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ చేపట్టిన మన్యం బందుకు ఆమె మద్దతు తెలిపారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే వైసీపీ ప్రభుత్వానికి గిరిజనులు భవిష్యత్తులో బుద్ధి చెబుతారని అన్నారు.

## జగ్గయ్యపేటలో 270 రోజులుగా అన్నా క్యాంటీన్

టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో 270రోజులుగా అన్నా క్యాంటీన్ నడుస్తుంది. శనివారం జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 270వ రోజు జగ్గయ్యపేట నియోజక వర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు కడుపునిండా భోజనం చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ఆస్తి పన్ను పేరుతో ప్రజలపై పెనుభారం

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా, ఈ ఏడాది దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్ళించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన ఆందోళనలు, ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కోని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ, గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం, జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్‌కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021-22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేసాయి. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలో మాదిరిగా ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు. బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

# ప్రాంతీయతకు అతీతంగా న్యాయ స్థానాలు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విభజించబడి జూన్ 2, 2014 ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు ఏర్పడ్డాయి. 8 డిసెంబర్ 2014న అమరావతి రాజధానిగా, నాటి ప్రతిపక్ష నేత జగన్మోహన రెడ్డి సాక్షిగా, రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. దానిని కేంద్రం ఆమోదించింది. 30 డిసెంబర్ 2014న రాజధాని అమరావతి అని రాష్ట్ర ప్రభుత్వం గజెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది, అదేరోజు విడుదల చేసిన జిఓ. నెం 254లోనూ గజెట్ గూర్చి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రస్తావించింది. ప్రతి రాష్ట్రానికి, కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఒక్కో హైకోర్ట్ ఉండాలన్న రాజ్యాంగం లోని ఆరవ భాగం, ఐదవ అధ్యాయం, 214వ నిబంధనను అనుసరించి హైకోర్టుల ఏర్పాటు జరిగింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఒకే హైకోర్ట్ ఉండేటట్లు పార్లమెంటు చట్టం చేయవచ్చు. సుప్రీం కోర్టు 29 అక్టోబర్ 2018న ఇచ్చిన ఉమ్మడి హైకోర్టు విభజన ఉత్తర్వులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని స్పష్టంగా పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జనవరి 1, 2019న ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఏర్పాటయింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రజా మోదం పొంది సజావుగా రాజధాని అభివృద్ధి జరుగుతున్న సమయంలో 2019 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ఘన విజయం సాధించి జగన్మోహన రెడ్డి అధికారంలోకి వచ్చారు. ఎన్నికల సమయంలో రాజధాని అమరావతి అభివృద్ధి చేస్తానని, తాను అక్కడే నివాస గృహం కూడా కట్టుకున్నానని ప్రజలకు నమ్మ బలికిన జగన్ రెడ్డి మాట తప్పి, మడం తిప్పి, 2019 డిసెంబర్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా మూడు రాజధానులు.. అమరావతిలో శాసన రాజధాని, విశాఖలో కార్యనిర్వాహక రాజధాని, కర్నూలు లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. మూడు రాజధానుల చట్టం తెచ్చారు. ప్రస్తుతం ఈ చట్టాన్ని ఉపసంహరించుకున్నా, సిఆర్డిఏ రైతులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రాజధానిని సమగ్రంగా అభివృద్ధి చేయాలని, రాజధాని విభజన చట్టం చేసే పరిధి రాష్ట్ర శాసన వ్యవస్థకు లేదని తన 307 పేజీల తీర్పులో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ స్పష్టమైన తీర్పును వెలువరించింది. ప్రస్తుతం హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీల్ చేసింది, విచారణ కొనసాగుతోంది. వీటిలో శాసన రాజధాని, కార్య నిర్వాహక రాజధాని విషయంలో సాధ్యాసాధ్యాలు ఎలావున్నా హైకోర్ట్ తరలింపు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని న్యాయ కోవిదులు, విజ్ఞుల నిశ్చితాభి ప్రాయం. మూడు రాజధానుల చట్టంపై హైకోర్ట్‌లో విచారణ జరుగుతున్న సమయంలో.. హైకోర్టు తరలింపు సంబంధించి మీకేమి అధికారం ఉంది అని న్యాయమూర్తి ప్రశ్నించిన సమయంలో రాష్ట్రానికి అధికారం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ స్పష్టంగా ప్రభుత్వ అభిప్రాయం చెప్పిన వైనం చూసాం. విషయం ఇంత స్పష్టంగా ఉన్నా కొంతమంది సూడో మేధావులు, తటస్థ ముసుగు ధరించిన దారితప్పిన మేధావులు హైకోర్ట్ తరలింపు రాష్ట్ర పరిధిలో ఉందని, రాజధాని ఉన్నచోటే హైకోర్ట్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ కొన్ని ఉదాహరణలు చూపుతూ సత్యాన్ని మరుగున పరచి ప్రజల్ని మభ్య పెడుతున్నారు. ఈ మేధావులు ఉదాహరించేది ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, కేరళ, మధ్యప్రదేశ్ , రాజస్థాన్ రాష్ట్రాల్లో రాష్ట్ర రాజధానిలో కాకుండా హైకోర్ట్ వేరే ప్రాంతంలో ఉందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రాజధానిలో కాకుండా కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటు చేయవచ్చని. అసలు వీరి వాదనలో పస ఎంత? ఏర్పాటు చేసిన ప్రాంతం నుండి ఎక్కడైనా హైకోర్ట్ ప్రధాన పీఠాన్ని వేరే ప్రాంతానికి తరలించారా? ఉన్నత న్యాయస్థానాల చట్టం 1861 ప్రకారం 1862వ సంవత్సరంలో మద్రాస్ నగరంలో మద్రాస హైకోర్టు, కలకత్తా నగరంలో కలకత్తా హైకోర్టు, బొంబాయి నగరంలో బాంబేహైకోర్టు, అలహాబాద్ నగరంలో అలహాబాద్ హైకోర్టు ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950 లో లక్నో రాజధానిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినా హైకోర్ట్ అలహాబాద్ లోనే ఉంచి అలహాబాద్ హైకోర్టు బెంచ్ లక్నో లో ఏర్పాటు చేశారు. ఇప్పటికి, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును అలహాబాద్ హైకోర్టు గానే పేర్కొంటారు. అలాగే కాలక్రమంలో తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఏర్పడినా మద్రాస్ హైకోర్టు, బాంబే హైకోర్టు, కలకత్తా హైకోర్టు ఆయా రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానాలుగా కొనసాగుతున్నాయి. అవసరమైన చోట్ల సౌలభ్యం కోసం హైకోర్టు బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. పైన పేర్కొన్న హైకోర్ట పేర్లు మార్చమని (ఉదాహరణకు మద్రాస్ హైకోర్టు పేరును తమిళనాడు హైకోర్ట్) రాష్ట్రాలు కేంద్రానికి విన్నవించినా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు. ఇక కేరళ రాష్ట్ర హైకోర్టు విషయానికి వస్తే 1949 సం.లో ట్రావన్కోర్, కొచ్చిన్ సంస్థానాలు విలీనం ద్వారా ఏర్పడిన ట్రావన్కోర్ - కొచ్చిన్ రాష్ట్ర హైకోర్టు కొచ్చిన్ పట్టణంలో 1949లో ట్రావన్కోర్ కొచ్చిన్ హైకోర్ట్ చట్టం (1949) ద్వారా ఏర్పాటు చేశారు. 1 నవంబర్ 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956 అనుసరించి తిరువనంతపురం రాజధానిగా ప్రస్తుత కేరళ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో అప్పటికే కొచ్చిన్ లో ఉన్న హైకోర్ట్ ను కేరళ హైకోర్ట్ గా నిర్ణయించారు. కేరళ విషయంలో కూడా రాష్ట్ర రాజధానిలో కాకుండా అప్పటికే ఉన్న హైకోర్ట్ ను కొనసాగించడం జరిగింది తప్ప ఉన్న చోట నుండి ఉన్నత న్యాయస్థానాన్ని మార్చలేదు. ఇక రాజస్థాన్ హైకోర్ట్ విషయం చూద్దాం - రాజస్థాన్ ఏకీకరణకు ముందు జోధ్పూర్ , జైపూర్, బికనీర్ తదితర ప్రాంతాలలో ఐదు హైకోర్టులు ఉండేవి. ఈ కోర్టుల వేర్వేరు అధికార పరిధులను రాజస్థాన్ హైకోర్ట్ ఆర్డినెన్సు 1949 ద్వారా రద్దు పరచి రాజస్థాన్ హైకోర్టు 1949 లో జైపూర్ లో స్థాపించబడినా, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956 అనుసరించి ఏర్పడిన ప్రస్తుత రాజస్థాన్ రాష్ట్రంలో హైకోర్టు ప్రిన్సిపల్ సీట్ జోధ్పూర్‌లో ఏర్పాటు చేశారు. 1 ఏప్రిల్ 1936న ఒరిస్సా ప్రత్యేక ప్రావిన్స్ గా ఏర్పాటైన తరువాత భారత ప్రభుత్వం ఒరిస్సా హైకోర్ట్ ఉత్తర్వు ,1948 ప్రకారం ఒరిస్సా హైకోర్ట్ కటక్‌లో అధికారికంగా ప్రారంభించారు. 1950 సం.లో భువనేశ్వర్ రాజధానిగా ఒరిస్సా రాష్ట్రం ఏర్పడినా హైకోర్ట్‌ను కటక్ లోనే కొనసాగించారు. మధ్యప్రదేశ్ హైకోర్ట్ విషయంలో 1936 సం.లో సెంట్రల్ ప్రావిన్స్‌ం బేరార్ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో జబల్పూర్ లో హైకోర్ట్ ఏర్పాటు చేశారు. తదనంతరం 1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అనుసరించి భోపాల్ రాజధానిగా మధ్యప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు హైకోర్ట్ ప్రధాన బెంచ్ జబల్పూర్ లోనే కొనసాగించడం జరిగింది. 1954 సం.లో మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంధ్ర హైకోర్ట్ ను గుంటూరు లో స్థాపించారు. తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా ఆంధ్ర రాష్ట్రం, హైదరాబాద్ రాష్ట్రం విలీనం ద్వారా 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిన సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ను రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. తిరిగి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014 ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలుగా విడిపోయిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన పీఠాన్ని రాజధాని అమరావతిలో స్థాపించడం జరిగింది.



లింగమనేని శివరామ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



మొన్న ఒంగులులో, నిన్న తెనాలిలో ఆర్యవైశ్యులపై అధికార పార్టీ గూండాలు దాడులు. టీడీపి కౌన్సిలర్ పై దాడిని ఖండించి, నిరసన తెలిపిన డూండి రాకేష్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం. తక్షణం విడుదల చేయాలి. ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై దాడులు చేస్తారా?. - దేవినేని ఉమా, మాజీ మంత్రి

## సీఎం అండతోనే రౌడీమూకలు రెచ్చిపోతున్నాయి : అచ్చెన్నాయుడు



జగన్ అండతోనే వైసీపీ రౌడీమూకలు రెచ్చిపోతున్నాయని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. పుట్టపర్తి ఘటనపై ఇందుకు ఉదాహరణ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అండతో రాష్ట్రంలో వైసీపీ రౌడీ మూకలు పెట్రేగిపోతున్నాయని మండిపడ్డారు. పుట్టపర్తిలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి, పల్లె రఘునాథరెడ్డి కారును ధ్వంసం చేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని వైసీపీ ఎమ్మెల్యే అరాచకాలకు నిలయంగా మార్చారని ఆరోపించారు. వైసీపీ రౌడీ మూకలు పట్టపగలు పూటుగా మద్యం తాగి దాడులు, దౌర్జన్యాలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దాడి చేసిన వైసీపీ గూండాల్ని వదిలేసి టీడీపీ కార్యకర్తలపై లాఠీ చార్జీ చేయటం ఏంటని నిలదీశారు. టీడీపీ కార్యకర్తలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## టిడిపితోనే కాపులు: చినరాజప్ప



ప్రారంభం నుంచి కాపులు, బీసీలు టీడీపీ పార్టీకి అండగా ఉన్నారని టీడీపీ సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. చంద్రబాబు ఆనాడు పాదయాత్ర చేస్తూ కాపులకు రిజర్వేషన్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. టీడీపీ పాలన కాపులకు స్వర్ణ యుగమని, టీడీపీ పార్టీకి సపోర్ట్ చేసేందుకు కాపులు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాపులకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతోందన్నారు. తమకు రాజకీయ రిజర్వేషన్ అవసరం లేదని. ఇతర వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లలో తమకు వాటా వద్దన్నారు. కాపు సంఘాలు చంద్రబాబుతో సమావేశం అయ్యి సమస్యలు చెపుతామన్నారు. జగన్ పాలన కాపులపై కక్షపూరితంగా ఉందన్నారు. టీడీపీతో కలసి పనిచేసేందుకు కాపు నాయకులు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## కన్నా లక్ష్మీనారాయణను కలిసిన మాజీ మంత్రులు



గుంటూరు పట్టణంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ను శనివారం మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు. ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైసిపికి గట్టి షాక్!

గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధికార వైసీపీకి గట్టి షాక్ తగిలింది. పోటా పోటీగా జరిగిన ఎన్నికలలో టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి కె. వి. కె సురేష్ విజయం సాధించారు. ప్రత్యర్థి అధికార పార్టీ కాసు వెంకటరెడ్డి పై 22 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో తెలుగుదేశం శ్రేణులు కొత్త ఉత్సాహంతో ఉన్నారు.

## యర్రా కుటుంబాన్ని పరామర్శించిన అంగర



రాజ్యసభ మాజీ సభ్యులు యర్రా నారాయణ స్వామి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ శనివారం పరామర్శించారు. సుదీర్ఘకాలం ఎమ్మెల్యే ఎంపీ, జడ్పీ ఛైర్మన్‌గా, మంత్రిగా పని చేసి జిల్లా అభివృద్ధికి ఏంతో కృషి చేసారని, ఆయన మరణం జిల్లాకు తీరని లోటు అని ఈ సందర్భంగా యర్రా చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## కూలీల కనీస అవసరాలను విస్మరించిన ప్రభుత్వం



రాష్ట్రంలో ఉన్న 98 లక్షల జాతీయ ఉపాధి హామీ కూలీల కనీస అవసరాలను ప్రభుత్వం విస్మరించిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు నర్సీపట్నంలో ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో మజ్జిగ కాదు కదా కనీసం మంచినీళ్లు ఇవ్వడం లేదని అసలు వారిని పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. టిడిపి హయాంలో వేసవి అలవెన్స్ ఇస్తే ఇప్పుడు అది ఆపేసారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కూలీలకు న్యాయం చేయాలన్నారు.

## నరసరావుపేటలో అభివృద్ధి అటకెక్కింది: చదలవాడ



నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి లేకుండా వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అవినీతి చేసి మైన్, వైన్, ఇసుక, గుట్కా మట్కా గంజాయి, భూ కబ్జా, రేషన్ మాఫియాను పెంచి పోషిస్తున్నారని డా॥ చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు. నరసరావుపేట పట్టణంలోని బాలయ్య నగర్లో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదలవాడ మాట్లాడుతూ. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిని అటకెక్కించి అవినీతి పరులకు కొమ్ము కాస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఖాళీ భూములు కనిపిస్తే కబ్జా చేయుటం వెంచర్లు వేసి అధిక ధరలకు అమాయకుల అంట కట్టడం శ్రీనివాస్ రెడ్డి అక్రమ సంపాదనకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందని విమర్శించారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధి ముసుగులో పగలు ప్రజల భూ సమస్యల పరిష్కారానికి శ్రీరంగనీతులు చెప్పడం రాత్రి గోపిరెడ్డి అనుచరులు పులివెందుల పంచాయతీలు చేసి ప్రజలను భయపెట్టి భూములు గుంజుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో పని చేసిన శాసనసభ్యులు అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టించారు అన్నారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనుచరులు అవినీతితో అభివృద్ధిని వెనక్కి నెట్టారని "ఇదేం కర్మ మన నరసరావుపేట నియోజకవర్గనికి అని చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతి, అక్రమాలను వ్యతిరేకించిన ప్రభుత్వ ఉద్యోగులను బలవంతపు సెలవుల మీద పంపించడం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రౌడీ రాజకీయానికి నిదర్శనమన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటేసి రౌడీ రాజకీయాలను తరిమి కొట్టాలని చదలవాడ ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ దాసరి రాజా మాస్టర్, టీడీపీ నాయకులు అత్తులూరి సీతారామయ్య, పాతూరి సుబ్బారావు, పాటిబండ్ల వాసు, గోవర్ధన్ రావు, కె సంజీవరావు, బట్టి కొండలు, పునాటి కృష్ణ మూర్తి, పున్నమి రాజు, శ్రీనివాసరావు, పాతూరి నాగేశ్వరావు, పెండాల అప్పారావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం జయప్రదం చేయండి : పయ్యావుల

అనంతపురం జిల్లా, ఉరవకొండ పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఉరవకొండ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో భాగస్వామ్యం కావాలని కేశవ్ పిలుపునిచ్చారు.

## పల్లె పల్లెకు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం



హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం హిందూపురం మునిసిపల్ పరిధిలోని 25, 28వ వార్డు కోట ఏరియాలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి శివ కుమార్, క్లస్టర్ ఇంఛార్జి రాఘువేంద్ర, మాజీ వైస్ ఛైర్మన్ జేపీకే రాము, అమర్నాథ్, బాబి, తిరుపతయ్య, మురళి స్వామి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



దేశంలో 12వ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. భోపాల్ నుంచి ఢిల్లీ వెళ్లే రైలును ప్రారంభించారు. ఈ రైలు ద్వారా ఢిల్లీ, మధ్యప్రదేశ్ మధ్య కనెక్టివిటీ మరింత పెరగనుంది. మధ్యప్రదేశ్ నుంచి ఢిల్లీకి 7 గంటల్లో చేరుకోనుంది.

- నరేంద్రమోదీ, ప్రధానిమంత్రి

# 'పెగాసిస్' తరహా సాఫ్ట్ వేర్ అవసరం

- బిడ్ లో 12 కంపెనీలు పాల్గొనే అవకాశం

రాబోయే వారాల్లో దాదాపు డజను మంది నిఘా సాఫ్ట్‌వేర్ కంపెనీల తయారీదారులు బిడ్లలో పాల్గొనే అవకాశం ఉందని ఫైనాన్సియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) తెలిపింది. సాఫ్ట్‌వేర్‌ను పొందేందుకు ప్రభుత్వం 120 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులతో మాట్లాడినట్లు వార్తాపత్రిక తెలిపింది. ఈ నివేదికపై వ్యాఖ్యానించడానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ నిరాకరిం చిందని వార్తాపత్రిక తెలిపింది. ఎన్‌ఎస్‌ఓ గ్రూప్‌చే తయారు చేసిన పెగాసస్ ఉపయోగించడాన్ని ప్రభుత్వం ఎన్నడూ అంగీకరించలేదని. పెగాసస్‌ను నియమించినట్లు ఎటువంటి ఆధారాలు కనుగొనలేదని సుప్రీంకోర్టు కమిటీ పేర్కొంది. అయితే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సహా భారతీయ జర్నలిస్టులు, విద్యావేత్తలు. ప్రతిపక్షాలకు చెందిన ప్రముఖుల ఫోన్లలో పెగాసస్ మాల్వేర్ ఉన్నట్లు అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు గుర్తించారు. 2017 రక్షణ ఒప్పందంలో దేశానికి పెద్ద ఆయుధ సరఫరాదారు అయిన ఇజ్రాయెల్ నుంచి పెగాసస్‌ను భారతదేశం కొనుగోలు చేసిందని న్యూయార్క్ టైమ్స్ గత సంవత్సరం తెలిపింది. వార్తాపత్రిక కథనాన్ని భారత ప్రభుత్వం ఖండించింది. భారతదేశానికి పెగాసస్ రూపాన్ని అందించడానికి అగ్ర పోటీదారుల్లో ఇంటెలెక్సా. ప్రిడేటర్ నిఘా స్పైవేర్‌ను తయారు చేసే ఇజ్రాయెలీ కంపెనీ గ్రీక్ కోర్టులో దావా వేసింది. ఇజ్రాయెలీ నిఘా సాంకేతిక సంస్థలైన క్వాడ్రీమ్, కాగ్నైట్ వంటి ఇతర కంపెనీలు నడుస్తున్నాయి. క్వాడ్రీమ్ వ్యవస్థాపకుల్లో ఇద్దరు మాజీ ఉద్యోగులున్నారు. ప్రపంచంలోని



అత్యంత అధునాతన స్పైవేర్ కంపెనీలకు ఇజ్రాయెల్ నిలయం. ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్, సైప్రస్, బెలారస్ వంటి దేశాలకు చెందిన పలు కంపెనీలు భారత్ వేలంలో పాల్గొనే అవకాశం ఉంది. ప్రతిపాదనల కోసం అభ్యర్థన రాబోయే వారాల్లో బయటకు వెళ్లే అవకాశం ఉందని ఎఫ్‌టీ తెలిపింది. ఇజ్రాయెలీ కంపెనీ ఎన్‌ఎస్‌ఓ, దాని పెగాసస్ హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్ చాలా ఎక్కువ ప్రొఫైల్‌గా మారాయని, మరింత తక్కువ కీ ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నాయని భావిస్తోంది. 'ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు భిన్నాభిప్రాయాలు, విమర్శకులను లక్ష్యంగా చేసుకుని స్పైవేర్‌ను దుర్వినియోగం చేశాయనే సాక్ష్యాలు పెరుగుతున్నప్పటికీ, ఈ అధునాతనమైన, పెద్దగా క్రమబద్ధీకరించని వాటికి డిమాండ్ ఎలా బలంగా ఉందో భారతదేశ ప్రయత్నం చూపిస్తుంది" అని ఎఫ్‌టీ తెలిపింది. ప్రిడేటర్ ఇప్పటికే ఈజిప్ట్, సౌదీ అరేబియా, మడగాస్కర్, ఒమన్ వంటి దేశాలకు విక్రయించారు. వీటన్నింటికీ బలహీనమైన మానవ హక్కుల రికార్డులున్నాయి.

## దాడి చేసిన వారికి మమత రక్షణ : స్మృతి ఇరానీ



హౌరాలో రామనవమి ఊరేగింపు సందర్భంగా జరిగిన హింసలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెన ర్జీపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ విరుచుకుపడ్డారు. రాళ్లతో కొట్టిన వారిని రక్షించారని ఆరోపించారు.ఒక ప్రకటనలో, బిజెపి నాయకుడు హిందూ మతం మతపరమైన కార్యక్రమాలపై ఇటువంటి దాడి జరగడం మొదటిసారి కాదని, లక్ష్మీ పూజ సమయంలో ఇలాంటి దాడి జరిగిందని ఆరోపించారు. అప్పుడు కూడా మమతా బెనర్జీ హిందూ సమాజాన్ని రక్షించలేక పోయారని ఇరానీ అన్నారు. రామనవమి నాడు హౌరాలోని కాజీపరా ప్రాంతంలో జరిగిన హింసాకాండ వెనుక హిందువులు లేదా ముస్లింలు కాదని, బిజెపి, ఇతర మితవాద సంస్థల హస్తం ఉందని బెనర్జీ శుక్రవారం నొక్కి చెప్పారు. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడాలని ఇరు వర్గాల ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## పాక్ డ్రోన్‌పై కాల్పులు : వెనక్కి మళ్లిన డ్రోన్

అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్థాన్ డ్రోన్‌పై భారత సైనికులు కాల్పులు జరిపారని, దీంతో వెనక్కి తగ్గాల్సి వచ్చిందని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) శనివారం తెలిపింది. డ్రోన్ ద్వారా ఎలాంటి ఆయుధాలు లేదా మాదక ద్రవ్యాలు గాలిలోకి జారవిడవకుండా చూసేందుకు భారీ శోధన ఆపరేషన్ జరుగుతోందని అధికార ప్రతినిధి తెలిపారు. "రామ్‌గఢ్‌లోని సాధారణ ప్రాంతంలో రాత్రి 12:15 గంటలకు (శనివారం) డ్రోన్‌ను గమనించి అప్రమత్తమైన దళాలు కాల్పులు జరిపాయి. ఫలితంగా డ్రోవన వెనక్కి వెళ్లిపోయింది.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్ : నక్సల్ మృతి

మహారాష్ట్ర గడ్చిరోలిలో పోలీసులకు, నక్సల్స్‌కు మధ్య శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సల్ మృతిచెందాడు. ఎన్‌కౌంటర్ శనివారం మధ్యాహ్నం కూడా కొనసాగుతోందని సమాచారం. భమ్రాగఢ్ తాలూకాలోని కియార్‌కోటి-అబుజ్మద్ అడవుల్లో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో పోలీసులు ఒక నక్సలైట్‌ను హతమార్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఎంపీ సంజయ్ రౌత్‌కు గ్యాంగ్‌స్టర్ బెదిరింపు



శివసేన ఉద్ధవ్ ఠాకరే వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తి నుంచి బెదిరింపు వచ్చింది. రౌత్‌ను ఏకంగా ఏకే-47తో లేపేస్తానని గ్యాంగ్‌స్టర్ బెదిరించిన ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తనకు ప్రాణభయం ఉందని సంజయ్ రౌత్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో పంజాబీ గాయకుడు సిద్ధూ మూస్ వాలా మాదిరిగానే సంజయ్ రౌత్‌ను హిందూ వ్యతిరేకిగా పేర్కొంటూ హత్య చేస్తామని బెదిరింపు సందేశంలో గ్యాంగ్‌స్టర్ పేర్కొన్నాడు. గతంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను కూడా చంపుతామని బెదిరించింది. శుక్రవారం రాత్రి పూణె పోలీసులు బెదిరించిన నిందితుడిని అదుపులోకి తీసుకుని ముంబయి పోలీసులకు అప్పగించారు. గత ఏడాది ఆగస్టులో పాత్రా చాల్ భూ కుంభకోణం కేసులో సంజయ్ రౌత్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరు గంటలకు పైగా ప్రశ్నించిన తర్వాత అరెస్టు చేసింది. ఏక్‌నాథ్ షిండే అధికారంలోకి వచ్చిన తర్వాత తమ క్యాంపు నాయకులకు భద్రత తగ్గించారని సంజయ్ రౌత్ ఆరోపించారు. తాను బెదిరింపులకు భయపడనని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని సంజయ్ చెప్పారు.

## 'సర్బత్ ఖల్సా' పిలుపును తప్పుపట్టిన ఎస్‌జీపీసీ

ఖలిస్థానీ నాయకుడు అమృత్‌పాల్ సింగ్ సోషల్ మీడియాలో 'సర్బత్ ఖల్సా' (మహాసభ) అని పిలిచినందుకు శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ విమర్శించింది. సిక్కు కమ్యూనిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాత అకల్ తఖ్త్ జతేదార్‌కు మాత్రమే అటువంటి సభను సమావేశపరిచే అధికారం ఉందని పేర్కొంది. అకల్ తఖ్త్ నుంచి బటిండాలోని దమ్‌దామా సాహిబ్‌కు 'సర్బత్ ఖల్సా' కోసం సింగ్ కోరిన తర్వాత ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

## అమిత్ షా బీహార్ పర్యటన రద్దు



మత హింస చెలరేగడంతో బిహార్‌లోని ససారాం పర్యటనను అమిత్ షా రద్దు చేసుకున్నారు. రామనవమి ఉత్సవాల సందర్భంగా ఘర్షణలు చోటుచేసు కోవడంతో ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. దాంతో హెూంమంత్రి అమిత్ షా ససారం పర్యటనను విరమించు కోవలసి వచ్చింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బిహార్‌లోని ససారమ్‌ను సందర్శించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో మతపరమైన అశాంతి కారణంగా పర్యటన రద్దు చేసుకున్నారు. అయితే, నవాడా జిల్లాలో శ్రీ షా పర్యటన రేపటిలాగే యథాతథంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి చెప్పారు.

## మహిళల వివాహ వయసు పెంచేందుకు కేరళ వ్యతిరేకం

మహిళల వివాహ వయస్సును 18 నుంచి 21కి పెంచే ప్రతిపాదనను కేరళ వ్యతిరేకించింది. ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశుఅభివృద్ధి శాఖ ఎన్‌సీడబ్ల్యుకి లేఖ రాసింది. మహిళలు 18 ఏళ్ల వయస్సులో ఓటు వేయడానికి అర్హులు కాబట్టి, వివాహం కోసం 21 వరకు వేచి ఉండాలని కోరడం సరి కాదని పేర్కొంది. పోక్సో చట్టం 2012 ప్రకారం ఏకాభిప్రాయంతో సెక్స్ చేయడానికి కనీస వయస్సు 18గా నిర్ణయించబడిందని డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

## ఐఈడి అమర్చిన నక్సల్స్ : రోడ్డు ధ్వంసం

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పోతంపర వద్ద నక్సల్స్ అమర్చిన ఐఈడీ పేలడంతో రోడ్డు దెబ్బతిన్నది. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. అయితే పేలుడు కారణంగా ఎటువంటి ప్రాణనష్టం సంభవించినట్లు నివేదికలు లేవు. ఈ వారం ప్రారంభంలో బీజాపూర్‌లో జరిగిన పేలుడులో ఓ అధికారి గుర్తు తెలియని నక్సల్స్ చేతిలో హతమయ్యారు.

ప్రపంచం
చైతన్యరథం
https://www.telugudesam.org/

రష్యా దండయాత్రతో పోరాడుతున్న దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా ఉక్రెయిన్‌కు 115 బిలియన్ డాలర్ల ప్యాకేజీలో 15.6 బిలియన్ల రుణాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆమోదించింది. రుణానికి సంస్కరణలు అవసరమవుతాయి.



# ఐరాసలో రష్యా, అమెరికా లడాయి

## బెలారస్‌లో అణ్వాయుధాల మోహరింపు

ఐక్యరాజ్యసమితి - బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలు మోహరించే మాస్కో ప్రణాళికలపై రష్యా, యుఎస్ శుక్రవారం ఐక్యరాజ్యసమితిలో ఘర్షణ పడ్డాయి. పొరుగున ఉన్న ఉక్రెయిన్ సైనిక ఓటమిని నివారించడానికి, అణు అపోకలిప్స్‌తో ప్రపంచాన్ని బెదిరించేందుకు క్రెమ్లిన్ చేస్తున్న ప్రయత్నంగా అమెరికా ఖండించింది. చైనా, రష్యా పేరు పెట్టకుండా ప్రణాళికాబద్ధమైన విస్తరణకు తన వ్యతిరేకతను స్పష్టం చేసింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మార్చి 25న తన దేశం బెలారస్‌లో వ్యూహాత్మక, తులనాత్మకంగా స్వల్ప-శ్రేణి, స్వల్ప శక్తిగల అణ్వాయుధాలు మోహరించాలని యోచిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఉక్రెయిన్ ఐరాస రాయబారి సెర్గి కిస్లిత్యా భద్రతా మండలి సమావేశానికి పిలుపునిచ్చారు. బెలారస్ అలెగ్జాండర్ లుకాషెంకో కౌన్సిల్ సమావేశానికి ముందు ముందడుగు వేశారు. రష్యా కూడా బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలను




మోహరించవచ్చని చెప్పారు. రష్యా దళాలు ఉక్రెయిన్‌లో యుద్ధానికి వేదికగా ఉపయోగించాయి. ఇటీవల మాస్కోలో జరిగిన సమావేశంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సంయుక్త ప్రకటనలో చేసిన సూచన ఉల్లంఘించడానికి పుతిన్‌కు కేవలం నాలుగు రోజులు మాత్రమే పట్టిందని కిస్లిత్స్య చెప్పారు. అణు దేశాలన్నీ తమ దేశాల వెలుపల అణ్వాయుధాలను మోహరించడం మానుకోవాలని, విదేశాల్లో మోహరించిన వాటిని ఉపసంహరించుకోవాలని ప్రకటించింది. అణు-భాగస్వామ్య ఏర్పాట్లను రద్దు చేయాలని పిలుపునిస్తామని, అన్ని అణ్వాయుధాల దేశాలు విదేశాల్లో అణ్వాయుధాలు మోహరించకూడదని, విదేశాల్లో మోహరించిన అణ్వాయుధాలను ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నా'మని చైనాకు చెందిన గెంగ్ షువాంగ్ అన్నారు. అణు విస్తరణను నిరోధించాలని,
అణు సంక్షోభాన్ని నివారించాలని ఆయన అన్నారు. రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా తాము అణ్వాయుధాలు బదిలీ చేయడం లేదని, అయితే కార్యాచరణ వ్యూహాత్మక క్షిపణి సముదాయాలు రష్యా నియంత్రణలో ఉంటుందన్నారు. ఇది మాస్కో అంతర్జాతీయ బాధ్యతలను ఉల్లంఘించదని అతను నొక్కి చెప్పారు.
కీలకమైన ఆయుధ నియంత్రణ ఒప్పందాలను యునైటెడ్ స్టేట్స్ నాశనం చేస్తోందని నెబెంజియా ఆరోపించారు. ఇతర దేశాలల్లో మోహరించిన వ్యూహాత్మక అణ్వాయుధాలపై పుతిన్ అభ్యంతరాన్ని అతను పునరావృతం చేశారు.

## 4న కోర్టుకు హాజరుకానున్న ట్రంప్

న్యూయార్క్ - అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2016 అధ్యక్ష ఎన్నికలకు కొన్ని రోజుల ముందు అడల్ట్ ఫిల్మ్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు డబ్బు చెల్లింపులపై క్రిమినల్ ఆరోపణలను ఎదుర్కొనేందుకు మంగళవారం మధ్యాహ్నం న్యూయార్క్ కోర్టుకు హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం మాజీ అధ్యక్షుడి న్యాయవాది జో టాకోపినా ఒక కొత్త మీడియా ప్రచారాన్ని ప్రారంభించారు. తన క్లయింట్ క్రిమినల్ కేసులో ఎటువంటి అభ్యర్థన ఒప్పందానికి అంగీకరించరని నొక్కిచెప్పారు. అది జరిగే అవకాశం లేదని ఆయన నమ్ముతున్నారన్నారని న్యాయవాది పేర్కొన్నారు.మాజీ అధ్యక్షుడు తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా గురువారం రాత్రి నేరారోపణపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆరోపణలను 'అవినీతి' అని ఆరోపించారు. న్యూయార్క్‌లో తాను న్యాయమైన విచారణను పొందలేనని ఆరోపిస్తూ కేసుకు అధ్యక్షత వహిస్తున్న న్యాయమూర్తి జువాన్



మెర్చన్‌ను విమర్శించారు. ట్రంప్ వచ్చే వారం లొంగిపోయే అవకాశం ఉందని, హుష్ మనీ విచారణలో నేరారోపణ తర్వాత లాయర్ చెప్పారు. అభియోగపత్రం గోప్యంగా ఉన్నందున ట్రంప్‌పై ఆరోపణలు ఇంకా తెలియరాలేదు. గురువారం రాత్రి భారీ జ్యూరీ తనపై అభియోగాలు మోపాలని నిర్ణయించినట్లు ఊహించని వార్త రావడంతో ట్రంప్ న్యూయార్క్‌లోని అధికారులకు లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. అతను తన ఫ్లోరిడా నివాసం, మార్-ఎ-లాగోలో ఉన్నారు.

## జల సమాధైన భారతీయులు సహా ఆరు మృతదేహాలు లభ్యం

టొరంటో - కెనడా నుంచి అమెరికాకు అక్రమంగా వెళ్లేందుకు ప్రయత్నించి సెయింట్ లారెన్స్ నదిలో మునిగి చనిపోయిన ఆరుగురిలో భారతీయ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని అధికారులు వెల్లడించారు. విదేశాల్లో పచ్చిక బయళ్లను కోరుకునే భారతీయులకు సంబంధించిన తాజా విషాదమిది. కెనడియన్ కోస్ట్ గార్డ్‌తో వైమానిక శోధనలో బోల్తాపడిన పడవ సమీపంలో క్యూబెక్‌లోని చిత్తడి ప్రాంతంలో పోలీసులు ఆరు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.. తప్పిపోయిన చిన్నారి ఆచూకీ కోసం ఆ ప్రాంతంలో వెతుకులాట కొనసాగుతోంది.

# కరాచీలో 'రంజాన్' తొక్కిసలాట: 12 మంది మృతి

కరాచీ - పాకిస్థాన్‌లోని ఓడరేవు నగరమైన కరాచీలోని రంజాన్ ఆహార పంపిణీ కేంద్రంలో శుక్రవారం జరిగిన ఘోరమైన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా కనీసం 12 మంది మరణించారు. పలువురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. కొందరు వ్యక్తులు ఆహారం పంపిణీ చేస్తున్న లైవ్ వైర్‌ను తెలియకుండా తొక్కడంతో తొక్కిసలాట జరిగి విషాదానికి దారితీసింది. వెంటనే, ప్రజలు ఒకరినొకరు తోసుకోవడం ప్రారంభించారు, దీని కారణంగా కొందరు సమీపంలోని కాలువలో పడిపోయారని పోలీసులు తెలిపారు. 'ప్రారంభంలో ఇద్దరు వ్యక్తులు లైవ్ వైర్‌పై కాలు వేయడంతో విద్యుదాఘాతానికి గురయ్యారు. అది భయాందోళనలకు, తొక్కిసలాటకు దారితీసిందని ఎస్ఎస్‌పీ అమీరుల్లా తెలిపారు. బాధితుల్లో ఎక్కువ మంది 40 నుంచి 50 ఏళ్లలోపు



మహిళలు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు.పిండిని పొందడానికి ప్రయత్నిస్తూ మహిళలతో సహా కనీసం 11 మంది మరణించారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో గత వారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఎన్నారై టిడిపి ఎగ్జిక్యూటివ్ కమిటీల నియామకం

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ఎన్నారై టిడిపి ఎగ్జిక్యూటివ్ కమిటీలను నియమించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ప్రకటనలో తెలిపారు.
ఇటలీ:
అధ్యక్షుడిగా గోనుగుంట్ల సాయి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా నరేష్ పానుగంటి, ప్రధాన కార్యదర్శిగా బోజేడ్ల గోపికృష్ణ కోశాధికారిగా గోపికృష్ణ, రీజనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్ గా మాదాల సూర్యతేజ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నరేష్ ముళ్లపూడిలను నియమించారు
మాల్టా (యూరప్):
అధ్యక్షుడిగా పొనుగోటి శివాజీ ఉపాధ్యక్షుడి గా వెట్టోరి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధికారి సుమంత్ బాబు పద్మాల, రీజియనల్ రిప్రెజెన్టేటివ్ గా పొంకాల ఆనంద్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దో డా హరీష్ లను నియమించారు.
ఐర్లాండ్ (యూరప్):
అధ్యక్షుడిగా భరత్ భాష్యం, ఉపాధ్యక్షుడిగా రాజేష్ పల్లేటి, ప్రధాన కార్యదర్శిగా జగన్ రెడ్డి ముత్తుమల, కోశాధికారిగా యశ్వంత్ రీజినల్ కౌన్సిల్ రిప్రెజెంటివ్ గా కిషోర్ బాబు, చలసాని, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రంగ గళ్ళాలను నియమించారు.

## భారత్‌తో చర్చలకు నాటో సిద్ధం



భారత్‌కు ఆసక్తి ఉంటే నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) భారత్‌తో సంబంధాలను పెంచుకోవడానికి సిద్ధంగా ఉందని అమెరికా నాటో రాయబారి జూలియన్నే స్మిత్ ప్రకటించారు. అయితే, నాటోను గ్లోబల్ మిలిటరీ కూటమిగా విస్తరించే తక్షణ ప్రణాళికలు లేవని ఆమె స్పష్టం చేశారు. దక్షిణాసియా, ఇండోపసిఫిక్ ప్రాంతంతో నాటో సంబంధాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని స్మిత్ నొక్కిచెప్పారు.

## నిన్న డాక్టర్ హత్య, నేడు సిక్కు వ్యాపారి ...

పెషావర్ - పాకిస్థాన్‌లోని మైనారిటీ వర్గాలపై జరుగుతున్న వరుస లక్ష్య దాడుల్లో తాజాగా శుక్రవారం పెషావర్‌లోని దిర్ కాలనీ ప్రాంతంలో ఒక సిక్కు వ్యాపారిని గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. పోలీసులు నేరస్థలం నుంచి 30 బుల్లెట్ షెల్స్‌ను సేకరించారు. దుకాణం నుంచి సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు. కరాచీలో ఒక హిందూ వైద్యుడు కాల్చి చంపిన మరుసటి రోజు ఇది జరిగింది.